




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 10-10-2025 పేజీలు: 19

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


# పేదవాడి వైద్యంపై బాబు కుట్ర

- ప్రవేటికరణ దుర్మార్గపు చర్య..మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణ పై కార్మికులకు నేను అండగా ఉంటాను
- ప్రవేటికరణ అడ్డుకునేందుకు నేను సిద్ధం
- జగన్ నర్సీపట్నం టూర్ సక్సెస్..
- రోడ్ షోకు అనూహ్య స్పందన
- వేలాదిగా తరలివచ్చిన జనం
- పలువురు నుంచి వినతుల స్వీకరణ
- రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందని విమర్శలు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడంపై మండిపాటు
- రాష్ట్రవ్యాప్తంగా పోరాటం సాగుతుందని వెల్లడి
- మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలి
- చికిత్స పొందుతున్న బాలికలకు రూ. లక్ష పరిహారం ప్రకటించాలి

2వ పేజీలో



కేజీహెచ్ పిల్లల వార్డులో బాధిత బాలికలను పరామర్శించిన జగన్

## దేవునికే శఠగోపం
# బరితెగించిన ఆక్రమణదారులు

2వ పేజీలో



- దేవాదాయ శాఖ హెచ్చరిక బోర్డు మాయం
- మండిపడ్డ ఎండోమెంట్ అధికారులు
- షెడ్డు తొలగించేయాలంటూ ఆదేశాలు

## భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

2వ పేజీలో




## జీ ఎస్ టీ తగ్గింపు తో భారీగా తగ్గిన వైద్య సేవల వ్యయం

- డి ఎం అండ్ హెచ్ ఓ డా.పి.జగదీశ్వర రావు



విశాఖపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్ : కేంద్రం తాజాగా తగ్గించిన జీ ఎస్ టీ వల్ల రోగులకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ జగదీశ్వ ర్ రావు అన్నారు. ఆ మేలు రోగులకు చేరేలా వైద్య సేవలు అందిస్తున్న యాజమాన్యం చేయాలని కోరారు. (తరువాయి 3వ పేజీలో)

## "సఖి సుంక్ష"
# ఆరోగ్య చికిత్సా కేంద్రాలు ప్రారంభం

3 లో


- నగరంలో ఈనెల 26 వరకు 3 సఖి సురక్ష కేంద్రాలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహణ
- ఎస్. హెచ్. జి మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్



# పేదవాడి ఆరోగ్యం పై బాబు కుట్ర..!

**(ప్రత్యేక ప్రతినిధి, నర్సీపట్నం మేజర్ న్యూస్)**

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. తన హయాంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని అన్ని ప్రయత్నాలు చేశారు. కొన్ని కాలేజీలు నిర్మాణం అయ్యాయి. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ మెడికల్ కాలేజ్ ప్రైవేట్ కి అప్పగించడానికి ప్రయత్నాలు చేస్తూ ఉండటంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ చర్యలను ఎండగట్టారు. పేదవాడికి ఉచితంగా వైద్యం అందించాలని తాను తపన పడితే నేటి కూటమి ప్రభుత్వం వైద్యం పేదవాడు కండకుండా చేస్తుందని దుమ్మెత్తి పోశారు. మెడికల్ కాలేజీలపై ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రజలకు తెలియజేసేందుకు ఆయన గురువారం నర్సీపట్నం పర్యటన చేపట్టారు. తన ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీని సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే అలాగే అసెంబ్లీ స్పీకర్ అయిన పాత్రుడు నియోజకవర్గం పరిధిలో నిర్మించిన మెడికల్ కాలేజ్ అని పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందంటూ ధ్వజమెత్తారు. అయితే జగన్ పర్యటనను అడ్డుకోవడానికి కూటమి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. అనుమతులు ఇవ్వలేమంటూ స్పష్టం చేసింది. తమిళనాడులో నటుడు విజయ్ బహిరంగ సభలో జరిగిన తొక్కిస్తే సందర్భంగా కొందరు మృతి చెందడం జరిగింది. జగన్ పర్యటనకు భారీగా జనం వస్తే ఇక్కడ కూడా అదే పరిస్థితి ఏర్పడుతుందని అందుకే రోడ్డు మార్గం ద్వారా జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వమని పోలీసులు కూడా తేల్చి చెప్పారు. విశాఖపట్నం నుంచి మాకవరం పాలెం వరకు హెలికాప్టర్ లో వెళ్లాలని సూచించారు. అయితే వైసీపీ శ్రేణులు మాత్రం అందుకు అంగీకరించలేదు. ముఖ్యంగా వైసిపి నాయకులు మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ అలాగే గుడివాడ అమర్నాథ్ లు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టిన సరే రోడ్డు మార్గం ద్వారా జగన్ పర్యటన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం షరతులతో కూడిన అనుమతులు ఇచ్చింది. జగన్ విశాఖ విమానాశ్రయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయనను చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. అభిమానంతో ఆయనపై పూల వర్షం కురిపించారు. అడుగడుగునా జై జగన్. . జై జగన్ అంటూ కాబోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. జగన్ పర్యటనలో దారి పొడుగునా వేలాది మంది వచ్చారు. స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూడాలని వినతి పత్రాలు అందజేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేయడానికి తాను వ్యతిరేకిని అంటూ జగన్ స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టీల్ ప్లాంట్ కార్మికులకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం కానివ్వబోమని హామీ ఇచ్చారు. అలా నర్సీపట్నం వెళ్లేంతవరకు దారి పొడుగునా ఆయన కోసం ప్రజలు వేచి చూశారు. మరి సమస్యలపై ఆయనకు వినతి పత్రాలు అందజేశారు. తనను పలకరించిన ప్రతి ఒక్కరిని తిరిగి ఆప్యాయంగా పలకరిస్తూ మనకి మంచి రోజులు వస్తాయి ఓపిక పట్టండి, భవిష్యత్తు వైసీపీ దే అంటూ భరోసా ఇచ్చారు. అనకాపల్లి లో కూడా జగన్ పర్యటన జనసంద్రంగా మారింది. ఇక్కడ కూడా భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. జగన్ ప్రతి ఒక్కరికి అపవాదం చేస్తూ ప్రజలకు మంచి జరగాలని ప్రజలు తరపున వైసీపీ పార్టీ పోరాటం చేస్తుందని కుటుంబ ప్రభుత్వం విధానాలను తమ పార్టీ వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. తాళ్లపాలెం లో కూడా అదే జన సందోహం. ఎక్కడ తగ్గలేదు. ప్రతి చోట జగన్ మానియా కనిపించింది. మాజీ సీఎం అయినప్పటికీ కూడా ఆయనకు జనంలో ఆదరణ మరింత రెట్టింపు అయింది. జనం కోసం జగన్ అన్నట్టుగా ఈ పర్యటన కొనసాగింది. ఒకపక్క జోరుగా వర్షం పడుతున్నప్పటికీ వర్షాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా ఆ వర్షంలో తడుస్తూ తన పర్యటన సాగించారు జగన్. పార్టీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు ఆయన వెంట నడిచారు. నర్సీపట్నం మెడికల్ కాలేజ్ దగ్గర ఊహించని విధంగా భారీ సంఖ్యలో ప్రజలు తరలి రావడం జరిగింది.ఆ వర్షంలో





వారంతా తడుస్తూ జగన్ కోసం ఎదురు చూడటం జరిగింది. జగన్ అక్కడికి రావడంతో అక్కడ ఉన్న ప్రజలలో ఉత్సాహం నెలకొంది. అక్కడ కూడా జై జగన్ అంటూ కాబోయే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జగన్ పర్యటనను అడ్డుకోవడానికి కూటమి ప్రభుత్వం చాలా ప్రయత్నం చేసింది. పోలీసులను ఉపయోగించింది. అయినా ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. జగన్ నేరుగా రోడ్డు మార్గం ద్వారా పర్యటిస్తూ జనాలను కలుసుకుంటూ చివరకు నర్సీపట్నం మెడికల్ కాలేజ్ వద్దకు చేరారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చడం ద్వారా వారిని అన్యాయానికి లోనుచేస్తారని ఆరోపించారు. తమ పాలనలో ప్రతి జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయబడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడం వల్ల పేదవారికి వైద్యం అందించడం అసాధ్యమవుతుందని, అందుకే ప్రభుత్వ వైద్య కళాశాలలు అందుబాటులోకి తెచ్చినట్లని పేర్కొన్నారు. నర్సీపట్నంలో 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టడం, కోవిడ్ సంక్షోభంలో రూ.500 కోట్లు ఖర్చు చేసి, ఈ మెడికల్ కాలేజీ పూర్తయిన తర్వాత 600 బెడ్లతో పేదలకు ఉచిత వైద్యం అందించనున్నట్లు జగన్ అన్నారు. అయితే, ప్రైవేట్ పరంగా మార్చడం వల్ల పేదవారికి వైద్యం ఎలా అందుతుందన్న ప్రశ్నను జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలలో ఏడు కాలేజీలు పూర్తయ్యాయని, అందులో 5 కాలేజీలలో 2023-24 సీట్లతో క్లాసులు ప్రారంభమయ్యాయని ఆయన అన్నారు. విజయనగరం, పాడేరు మెడికల్ కాలేజీల క్లాసులు కూడా మొదలైనట్లు జగన్ పేర్కొన్నారు. ఐతే అమరావతిలో లక్ష ఎకరాల భూమి, రోడ్లు, డ్రైనేజ్, కరెంట్, నీళ్లు కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నా, మెడికల్ కాలేజీలకు 5,000 కోట్లు (ఒక సంవత్సరం వెయ్యి కోట్లు) ఖర్చు చేయలేదని, వాటిని ప్రైవేట్ పరంగా మార్చడం ద్వారా పేదవారికి అన్యాయం చేస్తున్నదని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ ఆధునిక మెడికల్ కాలేజీలు పేదలకు ఉచిత వైద్యం, మెడిసిన్ చదవడానికి అవకాశాలు అందించే దేవాలయాలు, వాటిని ప్రైవేట్ పరంగా మారుస్తూ రాజకీయ లాభాల కోసం వినియోగించడం తట్టుకోలేమని ఆయన అన్నారు. పేదలకు ఉచిత వైద్యం దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం జరుగుతుందని ధ్వజమెత్తారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా తాను పోరాటం చేస్తానని, ప్రజల తరఫున తాను పోరాడుతానని, ఎట్టి పరిస్థితిలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

**కేజీహెచ్ పిల్లల వార్డులో బాధిత బాలికలను పరామర్శించిన జగన్**

కేజీహెచ్ లో పచ్చకామెర్లతో 65 మంది చిన్నారులు చికిత్స పొందుతున్నారు. కురుపాంలో బాలికలకు అస్వస్థత చేస్తే విశాఖ కేజీహెచ్ కు రావాల్సిన అధ్వాన్న పరిస్థితి ఏర్పడింది.మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలిని నేను డిమాండ్ చేస్తున్న.చికిత్స పొందుతున్న బాలికలకు రూ. లక్ష పరిహారం ప్రకటించాలి.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం న్యాయ పోరాటం చేయడానికి వైఎస్సార్ సీపీ పార్టీ సిద్ధంగా ఉంది.బాధిత బాలికల తరుపున మెడికో లీగల్ కేసులు వేస్తాం.వాటర్ సమస్య కారణంగా బాలికలకు అస్వస్థత వచ్చినట్లు తెలిసింది.ఆర్వో ప్లాంట్ యుద్ధప్రాతిపదికన రిపేర్ చేపించి అందుబాటులోకి తేవాలి. బాలికల ఆశ్రమ పాఠశాలను వసతులు మెరుగు పరచాలి.నేను ఉన్నాను అంటూ బాధిత చిన్నారులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు.

---

# బరితెగించిన ఆక్రమణదారులు

**అనకాపల్లి, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** దేవుని స్థలంలో ఉంటూ వ్యాపారం చేసుకుంటూ సదరు స్థలాన్ని స్వాహా చేసి దేవునికే శఠగోపం పెట్టేందుకు బరి తెగించిన వైనమిది. అనకాపల్లి దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామికి విలువైన భూమి ఉంది. దీన్ని అద్దెకు తీసు కున్న ఒకరు ఏకంగా ఎనిమిదేళ్ల కిందట బ్యాంకులో తనఖా పెట్టి రుణం తీసుకున్నారు. ఇప్పుడు అదే భూమిని మరొకరికి సబ్ లీజుకు ఇచ్చి షెడ్లు వేశారు. దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో దూపదీప నైవేద్యాలకు 1932లో వేదుల కుటుంబసభ్యులు 60 సెంట్ల స్థలాన్ని దానంగా ఇచ్చారు. అర్చకులు కృష్ణమాచార్యుల కుటుంబీకులు ఈ స్థలాన్ని ముగ్గురికి లీజుకిచ్చారు. వారిలో ఇద్దరు దేవాదాయ శాఖకు సక్రమంగా లీజు చెల్లిస్తున్నారు. మూడో వ్యక్తి 30 సెంట్ల స్థలాన్ని లీజుకు తీసు కోగా, 1988 మే 1తో గడువు ముగిసింది. ఆ తర్వాత లీజును పొడిగించలేదు. ఈ వ్యవహారంపై దేవాదాయశాఖకు, లీజుదారుకు మధ్య కోర్టులో వివాదం నడుస్తోంది. సదరు మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు ఇదే స్థలాన్ని హామీగా చూపి రాజమండ్రి లోని ఓ జాతీయ బ్యాంకు నుంచి రూ.2 కోట్లు రుణంగా తీసుకున్నారు. రుణ వాయిదాలు చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి రూ. 2.65 కోట్లు చెల్లించాలని బ్యాంకు నోటీసులు జారీ చేసింది. ఈ స్థలాన్ని వేలం వేస్తామని 2017లో నోటీసులు ఇవ్వగా. అప్పటి ఆలయ పాలకవర్గం దీన్ని అడ్డుకుంది. దేవస్థానం పాలకవర్గం, దేవాదాయశాఖ అధికారులు కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో వేలం రద్దు చేశారు. ఆ తర్వాత లీజుదారులు ఈ స్థలాన్ని కొంతమందికి సబ్ లీజుకు ఇచ్చారు. ప్రస్తుతం ఆ స్థలంలో భారీ షెడ్లు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఇది తెలుసుకున్న దేవస్థానం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, పూర్వ చైర్మన్లు తిమ్మ పాత్రుని చక్రవర్తి, సకలా గోవింద, శ్రీరాందాసు గోవిందతోపాటు విశ్వహిందూ పరిషత్తు సభ్యులు, అర్చకులు, దేవాదాయ శాఖ అధికా రులు నిర్మాణాలు నిలిపేయాలంటూ గత నెల 29న స్థలంలో బోర్డు ఏర్పాటు చేశారు.

**దేవస్థానం స్థలంలో ఏర్పాటు చేసిన షెడ్డు**

జుదారులు లెక్క చేయకుండా రాత్రికి రాత్రే బోర్డును తొలగించి షెడ్డు వేశారు. ఈ నేపథ్యంలో ఆలయ స్థలములో అక్రమంగా నిర్మించిన షెడ్డును దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె ఎల్ సుధారాణి గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అనకాపల్లి పట్టణం దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, అర్చకులకు చెందిన సర్వేనెంబర్ 224లో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై దేవాలయం పాలకవర్గం ఈఒ సంబంధిత అర్చకులు, భక్తులు ప్రజలు నిర్మాణాలను అడ్డుకున్న విషయంపై పలు దినపత్రికలు వచ్చిన వార్తలపై స్పందిస్తూ ఆక్రమణల పరిశీలనకు వచ్చామన్నారు. ఈ భూమి దేవాలయం అర్చకులకు చెందిన ఇనాం సర్వీస్ భూమి అని ఈ స్థలంపై దేవాదాయ ధర్మాదాయ శాఖ ట్రిబ్యునల్ కోర్టులో దావా ఉండగా సదరు వ్యక్తి ద్వారా కొంతమంది, దురాక్రమంగా స్థలములో ప్రవేశించి నిర్మాణాలు చేపట్టడం నేరమని, ఇక్కడ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును సైతం ఆక్రమణదారులు తొలగించారని, అక్రమార్గంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించుటకు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. స్థలంలో దేవాదాయ ధర్మదాయ శాఖ బోర్డును మళ్లీ ఏర్పాటు చేయమని సూచించారు. ఎన్ని చేతులు మారిన దేవాలయాల భూములు దేవాలయాలకు చెందే విధంగా మా శాఖ అధికారులు, ప్రభుత్వంవారు ముందుంటామని తెలియజేశారు. ఈ పర్యవేక్షణలో దేవాలయం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్య నిర్వహణ అధికారి బి మురళీకృష్ణ, అర్చకులు వఝల కృష్ణమాచార్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

---

# భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

**విశాఖ సిటీ, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వం చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల భూ సేకరణ త్వరితగతిన పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హారింద్ర ప్రసాద్ రెవెన్యూ అధికారులు అదేశించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు, రైల్వే లైన్ల విస్తరణ, ఇతర పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ, ఇతర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం ఉదయం క్రింది స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మెట్రో రైల్, సాధారణ రైల్వే లైన్ విస్తరణ, ఇతర అవసరాలకు కోసం చేపట్టాల్సిన భూసేకరణ సంబంధిత పనులు, ఇతర అంశాలపై ప్రస్తుత పరిస్థితిని అధికారులు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి ప్రాజెక్టుల పనులకు ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాల పరిష్కారంలో అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్ణీత కాలపరిమితిలో పనులు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్. భవానీ శంకర్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాథుర్, ప్రత్యేక ఉప కలెక్టర్ సుధాసాగర్, మెట్రో ప్రాజెక్టు అధికారులు, జీవీఎంసీ, విఎంఆర్డిఏ, ఏపీ ఈపీడీసీఎల్, పలువురు తహశీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# "సఖి సురక్ష" ఆరోగ్య చికిత్సా కేంద్రాలు ప్రారంభం

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘ ( ఎస్ . హెచ్. జి)మహిళల ఆరోగ్యం, సామాజిక ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరచడానికి మెప్మా ఆధ్వర్యంలో "సఖి సురక్ష " అనే కార్యక్రమాన్ని మహిళల ఆరోగ్యానికి సురక్ష కవచం గా రూపొందించడం జరిగిందని , ఎస్ ఎస్ జి మహిళలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన మెప్మా ఆధ్వర్యంలో జీవీఎంసీ యుసిడి విభాగం నిర్వహించిన "సఖి సురక్ష " కార్యక్రమాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు, మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, యు సి డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీఎం సత్యవేణి, స్టేట్ మిషన్ మేనేజర్ ఎన్.ఎన్.శ్రీనివాస్ , మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సరోజిని, డి ఎం అండ్ హెచ్ ఓ విభాగం డాక్టర్ లార్డ్స్ లూసీ,ఈ వైద్య డాక్టర్ల తో కలిసి బీచ్ రోడ్డు లో గల ఏయూ కన్వెన్షన్ సెంటర్, సాగరిక హాల్ నందు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ధ్యేయంగా చేపడుతున్న పథకాలలో భాగంగా ఎస్. హెచ్. జి మహిళల ఆరోగ్య రక్షణకు "సఖి సురక్ష" అనే కార్యక్రమాన్ని రూపొందించిన మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ భరత్ ను అభినందించారు. ఎస్ ఎస్ జి మహిళలు నిరంతరం వారి విధులు నిర్వహణలో నిమగ్నమై ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి ఉండటం లేదని భావించి వారి ఆరోగ్య రక్షణకు సురక్ష కవచంగా ఈ" సఖి సురక్ష ,కార్యక్రమం మొట్టమొదటిసారిగా నేడు విశాఖలో ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళల ఆర్థిక పురోగతికి , వారి ఆరోగ్య రక్షణకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారని, ఈ సఖి సురక్ష ఆరోగ్య పరీక్షల తనిఖీ కేంద్రాల్లో 35 సంవత్సరాలు పైబడిన ఎస్ హెచ్ జి మహిళలు ఆరోగ్య పరీక్షలు తనిఖీ చేసుకోవచ్చుని, ఈనెల 26 వరకు నగరంలో గాజువాక అనకాపల్లికి ఒక కేంద్రం, మధురవాడ, భీమిలికి ఒక కేంద్రం, పెందుర్తి ,జ్ఞానాపురం ప్రాంతాలకు ఒక కేంద్రం మొత్తంగా కేంద్రాలులో ఆ ప్రాంత ప్రజలకు సఖి సురక్ష ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడుతుందని, దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు ,మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్ ,గుండె జబ్బుల ప్రమాద కారకాలు, పోషకాహార లోపాలైన రక్తహీనత, విటమిన్ బి లోపాలు ,ప్రోటీన్ పోషకాహార లోపం, మహిళల ప్రత్యేక క్యాన్సర్లు: రొమ్ము, గర్భాశయ ,నోటి క్యాన్సర్ల ముందస్తు గుర్తింపు ,మానసిక ఆరోగ్యం: డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి,కౌన్సిలింగ్ అవసరాలు వంటి పదహారు రకాల ఆరోగ్య పరీక్షలు ఈ కేంద్రాల్లో జరుగుతాయి అన్నారు. ఈ సదవకాశాన్ని ఎస్ హెచ్ జి మహిళలు తప్పకుండా వినియోగించుకొని ఆరోగ్య రక్షణకు భద్రతను కలిగించుకోవాలని, ఆరోగ్యపరీక్షల తనిఖీల్లో బయటపడిన వ్యాధులకు చికిత్సలకు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు సూచించే సౌకర్యం కలిగించడం జరుగునని , ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఐదు లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పించడం జరుగునని కలెక్టర్ తెలిపారు.

# జీ ఎస్ టీ తగ్గింపు తో భారీగా తగ్గిన వైద్య సేవల వ్యయం

**(మొదటి పేజీ తరువాయి)**

గురువారం విశాఖపట్నం చిత్రాలయ థియేటర్ దరి జోన్-4 కార్యాలయ బిల్ జంక్షన్ సమావేశమందిరం నందు జి.ఎస్.టి 2.0 మీద ప్రైవేటు ఆసుపత్రుల మరియు ఇన్సూరెన్స్ యాజమాన్యం వారికి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు హాజరై మాట్లాడారు. జి.ఎస్.టి 2.0 వైద్య ఆరోగ్య శాఖలో చాలా మార్పులు తీసుకువచ్చిందని చాలా మందులు రేట్లు జి.ఎస్.టి 2.0 లో 5 శాతానికి మరియు అత్యవసర మందులు జీరో శాతం జి.ఎస్.టి తీసుకురావడం ద్వారా ప్రభుత్వం ఆరోగ్యశాఖకు మంచి సంస్కరణ చేసినట్లైందన్నారు. జీ ఎస్ టీ అసిస్టెంట్ కమిషనర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ పట్టణ/ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ప్రైవేటు ఆసుపత్రులు, లాబ్స్ మొదలగు వాటి యాజమాన్యం ప్రతినిధులు ఇన్సూరెన్స్ జి.ఎస్.టి 2.0 ద్వారా పేదవారికి అందరికి వైద్యం అందుబాటులోకి వచ్చినట్లు తెలియచేసారు. జిల్లా ఎయిడ్స్ అండ్, టీబీనియంత్రణ నోడల్ అధికారి డా.ఆర్.రమేష్ మాట్లాడుతూ జి.ఎస్.టి 2.0 ఆరోగ్యరంగంలో చాలా సంస్కరణలు తెచ్చిందని ధర్మామీటర్, మందులు వంటివి చాలా చౌకగా దొరుకుతాయని ఈ విషయాన్ని అందరికీ తెలియచేయాలని తెలియచేశారు. తదుపరి డిప్యూటీ కమిషనర్ సీతాలక్ష్మి జి.ఎస్.టి 2.0 వలన ఆరోగ్య రంగంలో చేకూరిన ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ పలు అంశాలు వివరంగా తెలియచేశారు. జి ఎస్ టీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పాత జి.ఎస్.టి, కొత్త జి.ఎస్.టి ల వివరాలను అందరికీ తెలియచేసారు. ఈ సమావేశానంతరం ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ బిల్ జంక్షన్ సమావేశ మందిరం నుండి జగదాంబ కూడలి మీదుగా మరల బిల్ జంక్షన్ వరకు జరిగింది. ఈ సమావేశం, తర్వాత జరిగిన ర్యాలీలో డెమో బి.నాగేశ్వర రావు, ఐ.వి.దిలీప్, ఎ.ఇ.ఒ, పి.వి.అబినవ్, ఇ.టి.ఐ., ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా అంటే వ్యాయామ సాధనాల ఆధ్యాత్మిక రూపం



**భీమునిపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** అవంతి ఇంజినీరింగ్ కళాశాల లోగురువారం అవంతి సంస్థల అధినేత మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సంపూర్ణ సహాయ సహకారాలు తో తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాలికల యోగా జట్టు ఎంపిక మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యోగా జట్టు ఎంపిక కార్యక్రమం లో విజయనగరం జవహార్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ పరిదిలో ఉన్న అన్ని ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బాలికల యోగా జట్లు పాల్గొని యోగాసనాలు ప్రదర్శించడం జరిగింది. బాలికలు వేసిన యోగాసనాలు వీక్షకులను అకర్షితులను చేసాయి. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ యోగా అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపంఅనీ, ఇది హిందుత్వ ఆధ్యాత్మిక సాదనలలో ఒక భాగమని, అంతే కాక మోక్ష సాధనలో భాగమైన ధ్యానం అతఃదృష్టి పరమానంద ప్రాప్తి లాంటి ఆధ్యాత్మిక పరమైన సాధనలకు ఇది ఒక పునాది అని, సాధారణంగా యోగా లో శారీరక ఆసనాలు,శ్వాస పద్దతులు, మానసిక ఆధ్యాత్మిక సాధన, శరీరం మనస్సు ఆత్మ ఐక్యత లాంటివి కీలకం గా ఉంటాయని, యోగా చేయడం వలన మానసిక ఆరోగ్యం శరీర దృఢత్వం,శారీరక వశ్యత, ఒత్తిడి తగ్గించుకోవడం కోసం యోగా ను చేస్తారని వయసుతో నిమిత్తం లేకుండా ప్రతీ ఒక్కరూ దీనిని ఆచరించి చేయాలని,నేడు విజయనగరం జవహార్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ పరిదిలో ఉన్న అన్ని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థినిలు పాల్గొని యోగా ఆసనాలు వేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమం వలన మిగతా విద్యార్థులు కూడా స్పూర్తిని పొంది ప్రతీ రోజు యోగాను ఆచరించాలని ఆయన చెప్పారు. అనంతరం యోగా ట్రైల్ జట్టులలో అత్యంత ప్రతిభ కనపరచిన విద్యార్థినులు బి. భవ్యశ్రీ, కే.నందిని,ఆర్ భవిత,యం.శ్రీ వైష్ణవి, జె.తేజశ్రీ, యం.శ్రీహిత, సి.హేచ్ భువనేశ్వరి, పి.శృతి, బి.హర్షిణిలను బెంగుళూర్లో స్వామి వివేకానంద యోగా కేంద్రంలో జరగబోయే 2025-2026 ఇంటర్ యూనివర్సిటీ యోగా టోర్నీ లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అవంతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మరళీ కృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ డా.యు.రాము, రాజాం యోగా ఆశ్రమం శిక్షణాకులు కే.శ్రీనివాసరావు, విశాఖ వ్యాలీ స్కూల్ యోగా శిక్షణాకులు కే.వెంకట్ ఎం.గాదర్, సమయ నిర్దేశికులు యం.కిరణ్ రాజు, సెలక్షన్ కమిటీ అధికారి రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా చంద్ర శేఖర్, ఆర్గనైజర్ గాయిత్రి తదితరులు పాల్గొన్నారు.



## జగన్ పర్యటనకు తరలి వెళ్ళిన వైసీపీ శ్రేణులు



**ఆరిలోవ, అక్టోబర్ 9, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం నర్సీపట్నం నియోజక వర్గంలో మాకవరం పాలెం వద్ద ఉన్న మెడికల్ కాలేజ్ సందర్శన సందర్భంగా గురువారం విశాఖకు చేరుకోవడంతో ఆయనకు స్వాగతం పలికేందుకు స్థానిక పదో వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీలతో, ఆటో లతో భారీగా తరలి వెళ్లారు. ఈ ర్యాలీలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, నాయకులు పతివాడ వెంకటలక్ష్మి, కంట్రేడ్డి కన్నబాబు, వైదా నారాయణరావు, కంటుబోతు తులసీరామ్, పతివాడ వెంకటలక్ష్మి తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏయూ పురుషుల, మహిళల జూడో పోటీలు ప్రారంబించిన ఫీజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఎ. పల్లవి




**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ జీమ్న జియంలో పురుషులు, మహిళల జూడో పోటీలు జరిగాయి. ఈపోటీలను ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచా ర్య ఎన్. విజయమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గోని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆచార్య ఎ.పల్లవి మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటి వివిధ ఎఫిలియేషన్ కళాశాలలు నుంచి వచ్చిన క్రీడా కారులు ఇంటర్ కాలిజియట్ జూడో పోటీలు తో పాటు యూనివర్శిటి జట్టు ఎంపిక ఉంటుంద న్నారు. ఎంపికయిన క్రీడాకారులు బోపాల్ లో నవంబర్ 10 నుంచి 14 వరకు ఈపోటీల్లో పురుషుల మహిళల పోటీల్లో పాల్గొనే అవకాశం కల్గుతుందన్నారు. కోచ్ ఆనందబాలు. గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ దిలీప్ కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెంచూరియన్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు సియులోని ఎన్‌సిసి క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగం



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** సెంచూరియన్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు సియులోని ఎన్‌సిసి క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగిచ్చారు. ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ కమోడోర్ సుమంత్ రాయ్జా, యూనిట్ కమాండర్ కల్నల్ తపస్ మండల్ జీ, లెఫ్టినెంట్ కల్నల్ భద్రయ్య జీలను సియుకి ఆహ్వానించారు. కల్నల్ మండల్ బదిలీపై గహతికి బయలుదేరుతున్నందున ముగ్గురు సీనియర్ అధికారులను సత్కరించారు. విశాఖ లో ఆయన చేసిన పనులు సహకారానికి కల్నల్ మండల్జీకి అత్యంత ప్రేమపూర్వక వీడ్కోలు పలికారు. సియులోని అందమైన క్యాంపస్‌లో క్రమశిక్షణ ఇంటెన్సివ్ స్కిల్ మౌలిక సదుపాయాలను కల్పన పట్ల అభినందించారు.

## ఇచా పౌండేషన్‌కు సోలార్ హీటర్ సిస్టమ్ బహుకరణ



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** దివంగత సామినేని సూర్యానారాయణ రావు, శ్రీ సులోచన జ్ఞాపకార్థం కొండకర్ల ఇచా పౌండేషన్ కు సౌలా హీటర్ సిస్టమ్ ను అందించినట్టు సామినేని సూర్యనారాయణ రావు మెమోరియల్ చారిటబుల్ కార్యదర్శి, ఏ యూ దూరవిద్య డైరెక్టర్ ఆచార్య డి. అప్పలనాయుడు తెలిపారు. ఈసందర్భంగా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించే సంస్థ లకు దఫ దఫాలుగా పలు వస్తులు బహుకరణ చేస్తున్నామన్నారు. విశాఖ లో ఉన్న స్వచ్ఛంద సంస్థలకు, వృద్ధాశ్రమాలకు సహకారం అందించడం జరిగిందన్నారు.




## యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



**నెల్లిమర్ల, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎన్.సి.సి. నూతన గ్రూప్ కమాండర్ సుమంత్ రాయ్ వెల్లడించారు. గురువారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీహార్ రాష్ట్రానికి బదిలీపై వెళ్తున్న 2(ఎ) ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండల్ కు వీడ్కోలు పలుకుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న సుమంత్ రాయ్‌కి ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుమంత్ రాయ్ మాట్లాడుతూ యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండల్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అందిస్తొన్న సౌకర్యాల గురించి వివరించారు.

# ఏడాదిలో ఆలయ పునర్నిర్మాణం పనులు పూర్తిచేస్తాం



### – గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు

**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 9: మేజర్ న్యూస్ :** పైడితల్లి అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణ పనులను ఏడాదిలోపల పూర్తి చేస్తామని ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు చెప్పారు. వచ్చే ఏడాది పండుగ నాటికి భక్తులకు ఇబ్బందులు తొలగిపోతాయని, వారు సంతోషించేలా పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

తమతోపాటు ఇటీవలే ఏర్పాటైన ఆలయ కమిటీ కూడా ఈ పనులను పర్యవేక్షించి, సకాలంలో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్నది ఎప్పటినుంచో తమకు ఉన్న ఆశయమని, అది ఇన్నాళ్లకు నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అభివృద్ధి పనులను ప్రారంభించడం తమ అదృష్టంగా పేర్కొన్నారు. మన రాజ్యాంగం, చట్టం ప్రకారం అభివృద్ధి పనులు పారదర్శకతతో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పైడితల్లి అమ్మవారి కీర్తిని, ప్రతిష్టను మరింత పెంచేందుకు తమవంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. అశోక్‌గజపతి కుమార్తె, విజయనగరం ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ చట్టప్రకారం ఆలయం చుట్టూ భూసేకరణ పూర్తయ్యిందని అన్నారు. దీంతో ఆలయ పునర్ నిర్మాణ పనులకు అవకాశం కలిగిందని, పనులను వేగంగా నిర్వహించి, ఏడాది లోపలే పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. త్వరలోనే భక్తుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని, ఆలయ విస్తరణ వల్ల అన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని ఆమె చెప్పారు.



## జెజెఎం పనులను పరిశీలించిన జిల్లా బృందం



**మెరకముడిదాం, అక్టోబరు 9, మేజర్ న్యూస్ :** మండలంలోని మెరకముడిదాం గ్రామంలో రూ. 1.15 కోట్ల వ్యయంతో చేపట్టిన జల జీవన్ మిషన్ పనులను జిల్లా అధికారి బృందం గురువారం పరిశీలించారు. జాతీయ జల జీవన్ మిషన్ టీమ్ ఎంపిక చేసిన స్కీముల పై నిర్వహించిన జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. జిల్లా పరిషత్ సీఈఓ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ ఈ కవిత ఆధ్వర్యంలో ఈ పనుల పరిశీలన చేపట్టారు. గ్రామంలో శివాలయం దగ్గర 120 కె ఎల్ ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్ తో పాటు రామమందిరం వీధిలోని కొళాయలను పరిశీలించారు. అనంతరం నీటిని శుద్ధి చేసిన తరువాత నీటిలో మిగిలిపోయిన క్లోరిన్ పరిమాణం తగిన మోతాదులో ఉందో, లేదో వీరు పరీక్షించడం జరిగింది. ఈ పరిశీలనలో డీ ఈ ఈ శ్రీలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు ఆర్ డబ్ల్యూ యస్ ఏ ఈ శివబాబు, పంచాయితీ విస్తరణ అధికారి శ్రీరాములునాయుడు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వినతులు స్వీకరించిన సీజిఆర్‌ఎఫ్



**చీపురుపల్లి, అక్టోబర్ 9 మేజర్ న్యూస్ :** విద్యుత్ సరఫరా, ఇతర సమస్యల పరిష్కారానికి విశ్రాంత జడ్జి బి.సత్యనారాయణ నేతృత్వంలోని సీజిఆర్‌ఎఫ్ సభ్యులు వినతులు స్వీకరించారు. స్థానిక ఆర్‌ఈసీఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతులు స్వీకరించారు. కాగా ఉదయం పది గంటలకు ప్రారంభించాల్సిన కార్యక్రమం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ప్రారంభించడంతో వినియోగదారులు అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు గృహ, వ్యవసాయ, పరిశ్రమలకు చెందిన వారు వినతులు అందజేశారు. కార్యక్రమంలో సీజిఆర్‌ఎఫ్ సభ్యులు, రెస్కో ఎండీ సన్యాసి నాయుడు, వినియోగదారులు పాల్గొన్నారు.

# బాడంగిలో విషాద ఘటన



## తండ్రిని సుత్తితో కొట్టి చంపిన కొడుకు



**బాడంగి, అక్టోబర్ 9 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం బాడంగి గ్రామంలో తండ్రిని కొడుకు దారుణంగా హత్య చేసిన సంఘటనచోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాడంగి గ్రామంలోని సినిమా కాలనీకి చెందిన బి. రాజేశ్వరరావు (71) చెప్పులు కుట్టి కుటుంబ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య ఉమ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు కొన్నేళ్ల క్రితం మరణించగా, చిన్న కుమారుడు బోనిగిరి లక్ష్మణరావు (40) మద్యం వ్యసనానికి గురై తరచూ తండ్రితో వాగ్వాదాలకు దిగేవాడని సమాచారం.గత రాత్రి మద్యం కోసం డబ్బులు అడిగిన కుమారుడికి తండ్రి ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన లక్ష్మణరావు, గురువారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో సుత్తి వంటి గూటాంతో తండ్రి చెవిపైన కొట్టి హత్య చేశాడు. ఘటన స్థలంలోనే రాజేశ్వరరావు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.సూచన అందుకున్న వెంటనే బాడంగి ఎస్సై జె. తారకేశ్వరరావు, క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి భార్య ఉమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు కూడా సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ జరిపి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వీఓఏలకు కనీస వేతనాలు చెల్లించాలి



**నెల్లిమర్ల, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** తమకు కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ మండలానికి చెందిన గ్రామైక్య సంఘాల సహాయకులు, సీసీలు వెలుగు ఏపీఎం సురేష్ కుమార్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. గతంలో కంటే ఆన్లైన్ సేవలు పెరిగినందున 5జి మొబైల్ ఫోన్లు, సిమ్స్ తమకు అందజేయాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఉద్యోగాలు తొలగించవద్దని కోరారు. అలాగే పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు మనూజ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

# సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

**రామభద్రపురం, అక్టోబరు 8 (మేజర్ న్యూస్) :** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్లో బుధవారం ఆయన మాట్లాడుతూ వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్లో ప్రభుత్వాలకు, రాజకీయాలకు, వ్యక్తి గతంగా తప్పుడు, అసత్య ప్రచారాలు చేస్తే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియాపై నిఘా పెంచామని, వ్యక్తుల గౌరవానికి భంగం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామ పంచాయతీల్లో వ ఎద్యం బెల్టుషాపులు ఏర్పాటు చేసినా, వేలంపాటలు వేసిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే నాటు తుపాకులు కలిగి ఉన్న వారు పోలీసులకు అప్పగించాలని, లేనిచో వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి.ప్రసాదరావు పాల్గొన్నారు.



## షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు



**పూసపాటిరేగ, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** అట్లతద్ది పర్వదినంతో పాటు గురువారం కూడా కలిసి రావడంతో మండలంలోని కందివలస శిరిడి సాయి మహిమాన్విత ఆలయానికి భక్తులు పోటెత్తారు. ముఖ్యంగా అత్యధిక మంది మహిళలు శిరిడి సాయి నాధుని సన్నిధికి చేరుకొని సాయినాధునికి అట్లు నివేదనగా ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అట్లతద్దినాడు మహిళలు అట్లతో నైవేద్యం సమర్పిస్తే మహిళల సౌభాగ్యం సుఖ, సంతోషాలు కలుగుతాయని పురాణాలు చెబుతుండడంతో మహిళలు సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అట్లను నివేదించారు. పంచామృతాలతో కూడిన అభిషేకాలను సాయి గురు విజయ రామయ్య నిర్వహించారు. షిరిడి సాయినాధుని జీవిత చరిత్రతో పాటు అట్లతద్ది నాటి విశిష్టతను ఈ సందర్భంగా విజయరామయ్య భక్తులకు వివరించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.




## విద్యార్థులు విలువలతో కూడిన విద్య నేర్వాలి

### – సత్యవరం ఉన్నత పాఠశాలలో ఆధ్యాత్మిక ప్రసంగం



**నరసన్నపేట, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీకాకుళం జిల్లా సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఎం. జనార్ధన రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధ్యాత్మిక బోధనా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. విలువలతో కూడిన విద్య పొందేందుకు విద్యార్థుల కృషి చేయాలని, ఆధ్యాత్మిక భావాలతో పాటు పెద్దల ఎడల గౌరవము, దైవము యెడల భక్తి భావాలు కొనసాగించాలని సూచించారు. ప్రతి విద్యార్థి మానవత్వాన్ని అవలంబిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తన వంతు భాగస్వామ్యాన్ని కొనసాగించాలన్నారు. నీతి నిజాయితీలు అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థిని విద్యార్థులకు నీతి కథలు, మానవతా విలువల గురించి బోధించారు. జనార్ధన రావు జిల్లాలోని 99 పాఠశాలల్లో తన ప్రసంగాలను కొనసాగిస్తూ 100 వ ప్రసంగాన్ని సత్యవరం ఉన్నత పాఠశాలలో ప్రసంగించారు. ఈ కార్యక్రమం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మ దినోత్సవ సందర్భంగా పాఠశాలలలో ఆధ్యాత్మిక ప్రసంగాలను కొనసాగిస్తున్నానని ఆయన తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వకుళారత్నమాల,కె. లక్ష్మణరావు, ఎస్. ప్రకాష్ రావు,బి. కేశవరావు లు వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతిరాణి, ఆయనను అభినందించారు.

## వరద ప్రాంతాల్లో ఎమ్మెల్యే మామిడి పర్యటన



**కొత్తూరు, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం లోని వంశధార నది వరద కు గురైన తీర ప్రాంత గ్రామాలనుగురువారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పర్యటించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. మండలంలో పొనుటూరు, కుద్దిగాం, మాకవరం,వీరానారాయణ పురం, మాతల, నివగాం, సోమరాజపురం ,మదనాపురం,వసప,ఆకులతంపర గ్రామాలలో ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు ప్రభుత్వమే పరిహారం అందజేస్తుందని అన్నారు. రెవిన్యూ అధికారులు నిర్వహిస్తున్న సర్వేలో నష్టపోయిన రైతులు తమ భూములు నమోదు చేసుకోవాలని అన్నారు, ఆయన వెంట తహసీల్దార్ కె బాలకృష్ణ , మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసీ వర ప్రసాదరావు, పి ఎ సి యస్ అధ్యక్షులు మాతల గాంధీ,పార్టీ అధ్యక్షులుఆగతముడి మాధవరావు, కోయిలాపు సంజీవరావు, ఆగతముడి అరుణ్ కుమార్, అరుబోలు దశరద రావు టోంపల తిరుపతిరావు, నెల్లి అచ్చుతరావు,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలు సొంత ఆదాయ వనరుల సమకూర్చుకోవాలి



**శ్రీకాకుళం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం మండలం లో స్వంత ఆదాయ వనరుల పై సర్పంచ్ లు మరియు పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమణకు శ్రీకాకుళం శాసనసభ్యులు గోండు శంకర్ హాజరు అయ్యి పార్టీలు అతీతంగా సర్పంచ్ లు అందరు పంచాయతీ మౌలిక వసతులు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు, గ్రామాలకు కనెక్టివిటీ, డ్రైనేజ్ సదుపాయాలు కల్పించాలనీ మరియు ప్రతి పంచాయతీ నుండి ఇంటి పన్నులు వసూలు చేయాలని మరియు పంచాయతీ సొంత నిధులు సర్వసమకూర్చుకొనటకు కృషి చేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రకాష్, ఎంపిడిఓ కె. సూర్యనారాయణ, సర్పంచ్ లు మరియు కార్యదర్శులు శిక్షణ కార్యక్రమణకు హాజరయ్యారు.

## ఆకర్షవంతమైన బోధన అందించండి : ఎంఈఓ



**నరసన్నపేట, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం కామేశ్వరపేట, కొల్లవానిపేట,కొబగాం ప్రాథమిక పాఠశాలలను గురువారం మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను పరిశీలించిన అనంతరము విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల బోధన మెరుగుదలకు ఉపాధ్యాయుల కృషి చేయాలని, ఆకర్షవంతమైన బోధన అందించాలని ఎంఈఓ సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కొల్లవానిపేట అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి విద్యార్థులకు ప్రాథమిక విద్యను ఆటపాటలతో నేర్పించాలని సూచించారు. సిఆర్ఎంటి శ్రీనివాసరావు , ప్రధానోపాధ్యాయులు అచ్చుతరావు, సింహాచలం నాయుడు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేయాలి

### – జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, అక్టోబరు 9, మేజర్‌న్యూస్:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణ సీజన్ రానున్న నేపథ్యంలో ధాన్యం సేకరణకు సమయం ఉన్నందు వలన గ్రామ, మండల స్థాయిలో సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ధాన్యం సేకరణ ఆలస్యం లేకుండా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరణ చేయాలని ఆదేశించారు. పంటలు పండిన తర్వాత వర్షాలు వస్తే రైతులకు టార్పాలిన్లు అందేటట్లు చూడాలని చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ క్రాప్ ఎంత అయ్యిందని కలెక్టర్ వ్యవసాయ శాఖ జెడిని అడుగగా ఉద్యానవన, వ్యవసాయ శాఖలు కలిపి 5 లక్షలు అయినట్లు జెడి కలెక్టర్ కు వివరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ గత సమస్యలు పునరావృతం కారాదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సిబ్బంది అందరూ బాధ్యతగా ఉండాలని చెప్పారు. రైతులకు, అధికారులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ జరుడుతుందని తెలిపారు. రైతులకు ముందుగానే ఒక ప్రణాళికను తెలియజేయాలని వ్యవసాయ శాఖ జెడి ని ఆదేశించారు. సివిల్ సప్లయ్స్ డియం వేణుగోపాల్ మాట్లాడుతూ రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ధాన్యం సేకరణకు ఇచ్చే సిబ్బంది కి శిక్షణ ఇస్తామని చెప్పారు. 630 సచివాలయాలు ఉండగా, 530 రైతు సేవా కేంద్రాలు ద్వారా ధాన్యం సేకరణ జరుగనున్నట్లు వివరించారు. గతంలో ఎదుర్కొన్న సమస్యలను అధికమించాలన్నారు. సిబ్బంది అందరూ బాగా పని చేసే విధంగా శిక్షణ బాగా ఇస్తామన్నారు. రైతుల వద్ద తీసుకోనున్న ధాన్యంలో ఉన్న తేమ శాతం తెలుసుకొనే విధంగా అక్కడే మిషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైస్ మిల్లు, రైతు సేవా కేంద్రాలు వద్ద ఉన్న తేమ తెలియజేసే మిషన్లు ఒక కంపెనీవై ఉంచాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ధాన్యం సేకరణ చేయాలని చెప్పారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకోవాలి. 5135 జిపియస్ కలిగిన వాహనాలు ఉంటాయన్నారు. జిపియస్ ఉన్న వాహనాలను మాత్రమే ధాన్యం తరలింపుకు తీసుకుంటామని చెప్పారు. కష్టోడియన్ ఆఫీసర్ ప్రముఖపాత్ర పోషించాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా సిబ్బంది అందరూ చూడాలి.

## వైసీపీ నాయకులను అడ్డుకున్న పోలీసులు..



**నరసన్నపేట, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఛలో నర్సీపట్నం కార్యక్రమానికి బయలు దేరిన జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ , టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్ , యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ,ఎంపీపీలు ఆరంగి మురళిధర్ ముద్దాడ బైరాగి నాయుడు, జెడ్పీటీసీ చింతు రామారావు, రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, రాష్ట్ర యూత్ కార్యదర్శి చింతు రాఘవ, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్ , జిల్లా ఎస్సి సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కోటిపల్లి శ్రీనివాస్ , సర్పంచ్ కనపల శేఖర్ రావు, ఎంపిటిసి భావన వైకుంతరావు , దుల్ల రమణ , తోట భార్గవ్ , చిట్టి రవి , బాన్న శ్యామ్ , ముఖ్య నాయకులు ఉన్నారు . నియోజకవర్గ నాయకులకు మడపాం టోల్ ప్లాజా వద్ద పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులతో వాగ్వివాదానికి దిగిన నేతలు అనంతరము నర్సీపట్నం చేరుకున్నారు..

# జీఎస్టీ 2.0 వైద్య ఆరోగ్య రంగ సంస్కరణల అవగాహన సదస్సు

### - బి సూపర్ జీఎస్టీబి సూపర్ సేవింగ్స్
### - డా.నల్లి రవికుమార్



**పోలాకి, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో “జీఎస్టీ 2025 వైద్య ఆరోగ్య రంగంలో సంస్కరణలు – ప్రజలకు లాభాలు” అనే అంశంపై ఈరోజు ప్రత్యేకమైన అవగాహన సదస్సు నిర్వహించబడింది. సదస్సు లో ముఖ్య అతిధి డా. నల్లి రవికుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి మాట్లాడుతూ,“జీఎస్టీ 2025లో కేంద్ర ప్రభుత్వం చేసిన పన్ను సవరణలు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీశాయి. జీవన రక్షక ఔషధాలపై, వైద్య పరికరాలపై, హెల్త్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఆరోగ్య సేవలు తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వచ్చాయి,” అని పేర్కొన్నారు. జీఎస్టీ 20 25 పోస్టర్ని ప్రజలకు పరిచయం చేస్తూ నిత్యవసర వస్తువులు వాటితో పాటు వైద్య రంగంలో వచ్చిన నూతన సంస్కరణలు గురించి వివరించడం జరిగింది. యువత ఈ సంస్కరణలతో వచ్చే అవకాశాలను అర్థం చేసుకోవాలనీ ఆరోగ్య సాంకేతికత, టెలిమెడిసిన్, డిజిటల్ హెల్త్ రంగాల్లో కొత్త ఉద్యోగాలు, స్టార్టప్స్ సృష్టించడానికి ఇది సరైన సమయం అని డాక్టర్ నల్లి రవికుమార్ ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వి రవికుమార్ మాట్లాడుతూ ఈ జీఎస్టీ 20 25 నిత్యావసర వస్తువులు మందులు వినియోగంలో వినూత్నమైన మార్పు తీసుకువచ్చిందని దీని ప్రజల్లో అవగాహన కలిగించాలని అన్నారు.సదస్సు ముగింపు సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు ఆరోగ్య అవగాహనపై ప్రశ్నలు అడిగి, డాక్టర్ రవికుమార్ వాటికి సమాధానాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశము లో భాగంగా ఇన్ఫ్లుయెన్సర్ ద్వారా ఆటిట్యూడ్ని తీసుకోవడం జరిగింది. హెల్త్ ఇన్సూరెన్స్ జీవిత బీమా వంటి అంశాలలో జరిగిన మార్పులు గురించి వివరించడానికి ఎల్ఐసి ఏజెంట్ మరియు బ్యాంక్ ఉద్యోగి ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మండల పరిపాలనాధికారి సూర్యప్రకాశరావు , సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పి ఎమ్ ఓ ఓ సాంబశివరావు పర్యవేక్షకులు శేఖర్ బాబు మోహిని ఏఎన్ఎంలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్ వి ప్రసాద్ లో వృద్ధులకు అవగాహన సదస్సు



**ఆరిలోవ, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** హనుమంతు వాక, ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్యశాల లో వయో వృద్దుల నేత్ర సంగ్రక్షణపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. అత్యాధునిక నేత్ర వైద్యశాల కల్లం అంజిరెడ్డి క్యాంపస్, జిఎంఆర్ వరలక్ష్మి క్యాంపస్, విశాఖపట్నం,మిధు తులసి చన్రాయ్ క్యాంపస్, భువనేశ్వర్, కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్, విజయవాడ, రాజ శేఖర్ రెడ్డి క్యాంపస్, కడప కేంద్రాల వద్ద ఎల్డర్లీ ఐ కేర్ సెంటర్స్ లో ప్రత్యేక వృద్ధుల నేత్ర సంరక్షా కేంద్రాల అందుబాటులో ఉన్నాయి. వృద్ధాప్యంలో కలిగే జ్ఞాపక శక్తి లోపాలు, పోషకాహార లోపం, వినికిడి లోపం, దృష్టి లోపం, నిరాశ వంటి ముందస్తు సమస్యలను గుర్తించి సకాలంలో సరైన చికిత్సను సూచించటం జరుగుతుంది. ఈ కేంద్రాలలో ఫాల్ ప్రివెన్షన్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ లను ఏర్పాటు చేసి, సాధారణంగా స్నానాల గది, మెట్ల పైన జారి పడటం వలన సంభవించు గాయాలు గురించి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అ వ గా హ న కలిగిస్తుంది. వృద్దుల స్నానం కొరకు షవర్ కుర్చీలు హ్యాండ్ షవర్ల ఏర్పాటు, మెట్లు దిగటానికి రెండు వైపుల రెయిలింగ్ ఏర్పాటు, బాగా కనిపించ టానికి లైటింగ్, జారుటకు వీలులేని ఫ్లోరింగ్, వాకింగ్ చేతి కర్ర వాడటం, వ్యాయా మం చేయటం, క్రమం తప్పకుండా పరీక్షలు, ఫిజియోథెరపీ, నిర్వహిస్తారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల అన్ని కేంద్రాలలో "అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించినట్లు వృద్ధుల నేత్ర సంరక్షణ విభాగాధిపతి డాక్టర్ అవినాష్ పతేంగే అన్నారు.

# గాయకుడు ఘంటసాల అంశం పై ఉపన్యాస కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం సంగీత మరియు నృత్య విభాగంలో నేడు శతాబ్ది గాయకుడు ఘంటసాల అనే అంశంపైన ఉపన్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంటసాల గ్రంధాల దాత ప్రచార కర్త అయిన పి. మురళీధర్ పాల్గొని శతాబ్ది గాయకుడు ఘంటసాల అనే అంశంపైన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఘంటసాల వెంకటేస్వర రావు వంటి గాయకులు చాల అరుదుగా ఉంటారని అయన జీవితం లోని ముఖ్య అంశాలను అయన సాధించిన విజయాలను అందరికి తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు మాట్లాడుతూ ఘంటసాల ఒక గొప్ప మధుర స్వరం అని అయన పాటలు అయన కీర్తి ఎప్పటికి సజీవంగా వుంటాయని అన్నారు. గౌరవ అతిధిగా పాల్గొన్న ఆచార్య పి. బాబీ వర్ధన్ మాట్లాడుతూ గంటసాల కేవలం తన స్వరంతో ప్రజలను ఎంతగా ఆకర్షించారో సమాజాన్ని చైతన్య పరచడంలో సైతం అయన తనదైన పాత్ర పోషించారని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమం లో సంగీత మరియు నృత్య విభాగపు విభాగాధిపతి ఆచార్య కె.సరస్వతి విద్యార్థి, బిఒఎస్ చైర్ పర్సన్ ఆచార్య ఏ. అనురాధ, విభాగ పూర్వ ఆచార్యులు మండపాక శారద విద్యార్థులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ జట్టులో ఎంపిక



**ఆనందపురం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** ఆనందపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపికయి నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. కామేశ్వరరావు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు డి. సాయి తేజ, డి. దీక్షిత జిల్లా సాఫ్ట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ సందర్భంగా పాఠ శాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. నరసింహమూర్తి, వి. బుజ్జి, వై.ఎ.ఆర్.కె. ప్రసాద్ కలిసి అభినందించారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి పాఠశాలకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మద్యం కుంభకోనాన్ని వెలిగితీసింది కూటమి ప్రభుత్వమే...!

## - జగన్ కు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కౌంటర్



**భీమునిపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు మాట్లాడుతూ వైసిపీ హయాంలో నకిలీమద్యం కుంభకోణం ఏ స్థాయిలో జరిగిందో నేడు దర్యాప్తు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు లెక్కలు తేలుస్తారని జస్ట్ ఫర్ వెయిట్ అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, నకిలీ మద్యం కేసులో ఎంతటివారినైనా వదిలిపెట్టొద్దని ఆయన చెప్పారని, ఆకోవలో పక్కాగా అధికారులు నిందుతులకోసం వేట సాగిస్తున్నారని, ఎన్నికల ముందు వైసిపీ నుండి టిడిపికి జంప్ అయిన నాయకులకు మద్యం కేసుతో సంబంధాలు ఉన్నాయని తెలియగానే క్షణం కూడా ఆలోచించకుండా పార్టీ నుండి సస్పెండ్ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని అన్నారు. వివాదస్పదులను క్షణం కూడా ఆలోచించకుండా పార్టీ కార్యక్రమాలకు దూరం పెట్టారని దటీజ్ చంద్రబాబు అని అన్నారు. నకిలీ డిస్టలరీల ఏర్పాటు వైసిపీ హయాంలోనే జరిగిందనే విషయాన్ని మర్చిపోవద్దని ఆయన గుర్తు చేశారు. దళిత డ్రైవర్ శవాన్ని డోర్ డెలివరీ చేసిన అనంతబాబుని అభినందించారని, చంద్రబాబు ఇంటిపై రాళ్ళదాడి చేసిన జోగి రమేష్ కి మంత్రి పదవి ఇచ్చి గౌరవించారని కౌంటర్ ఇచ్చారు. మీరా కూటమి ప్రభుత్వం కోసం, ముఖ్యమంత్రి చంద్రబాబు కోసం మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కల్తీ మద్యం ద్వారా వచ్చిన వేలకోట్ల రూపాయలతో రాజకీయాలు చేసి, ప్రజలను మభ్య పెట్టాలని మీరు చూశారని, మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు జరిగితే ఎక్కడ దొరుకుపోతామనే భయంతో అన్నీ నగదు చెల్లింపులే చేశారని, వేలమంది పేదలను కల్తీ మద్యం ద్వారా పొట్టన పెట్టుకున్న మీకు ప్రజలు 11 అంకెను ఇచ్చినా ఇంకా మీరు మారలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నికల హామీలనే కాకుండా ఇతర హామీలను కూడా నెరవేరుస్తుందని,యువతకు ఉపాధి, మహిళలకు రక్షణతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకొని పాలన సాగిస్తున్న చంద్రబాబు సర్కార్ కు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలియజేశారు.

# చలో నర్సీపట్నం కార్యక్రమానికి ఉత్సాహంగా బయలుదేరిన వైసీపీ శ్రేణులు



**పద్మనాభం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎంతో ఉత్సాహంగా చలో నర్సీపట్నం కార్యక్రమానికి బయలుదేరినారు. మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం రాకతో పద్మనాభం మండలం వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి చలో నర్సీపట్నం కార్యక్రమానికి బయలుదేరినట్లు వైసిపి మండల అధ్యక్షుడు కోరడ లక్ష్మణరావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు కె లక్ష్మణరావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి బయలుదేరినట్లు, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, కక్షపూరిత చర్యలను, ఎటువంటి అభివృద్ధి చేయకపోవడం, ప్రశ్నించిన వారి పై కక్షపూరితంగా వ్యవహరించడం , వైసీపీ ప్రభుత్వ హయాములో చేసిన మంచి పనులను, అభివృద్ధి పనులను తాము చేసినట్లుగా చిత్రీకరించడాన్ని వంటి అనేక విషయాలపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గళం విప్పనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంకి మండలములోని వైసీపీ శ్రేణులు, అభిమానులు, తదితరులు తరలి వెళ్లారు.

# ఘనంగా దుర్గాదేవి అమ్మవారి మహోత్సవములు



- వెలగపూడి ప్రతాప్ రుద్ర

**ఆరిలోవ, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11వ వార్డు పరిధిలోగల కృష్ణ నగర్ లో కనకదుర్గ యువజన సేవా సంఘం, కృష్ణ నగర్ కనకదుర్గ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో పచ్చిపాల శ్రీనివాస రావు నేతృత్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 11వ వార్డు టిడిపి ఇన్చార్జ్ రాగతి అచ్యుతరావు ఆహ్వానం మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తనయుడు వెలగపూడి ప్రతాపరుద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించి ఆయన చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ అధ్యక్షులు పచ్చిపాల సూరి, 11వ టిడిపి అధ్యక్షులు ముగడ రాజారావు, టిడిపి సీనియర్ నాయకులు మోది అప్పారావు, జనసేన నాయకులు విక్రమ్, రాజేశ్వరి టిడిపి మహిళా నాయకురాలు సీత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సువారు గ్రామాల నుంచి సుమారు 2 వేల మంది పైగా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.

# అదనపు ప్రభుత్వ ప్లీడర్ వర ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**విశాఖపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** జిల్లా కోర్టు లో అదనపు ప్రభుత్వ ప్లీడర్ గా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సీనియర్ నాయకుడు డి వి ఎస్ కే వర ప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా విశాఖ టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, గవర్నమెంట్ ప్లీడర్ బుగతా సత్యనారాయణ, మాజీ ఎడిషనల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్ కర్రి పార్థసారథి,బారో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆడారి అప్పారావు, పల్లా బాలాజీ, శివకుమార్ తదితరులు వర ప్రసాద్ ను కలసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఈ నెల 17న 6వ జోన్ లో బహిరంగ వేలం

**విశాఖపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 6వ జోన్ (గాజువాక) పరిధిలోని పలు రోడ్డు మార్జిన్ మార్కెట్లు, వారపు సంతలలో వ్యాపారాలకు అక్టోబర్ 17న ఉదయం 11 గంటలకు బహిరంగబలం నిర్వహించనున్నట్టు 6వ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గాజువాక 6వ జోన్ పరిధిలో వార్డు నెం.64 నుండి 79 మరియు 85 నుండి 88 వరకు (స్టీల్ ప్లాంట్ వార్డు మినహాయించి) వార్డులలో గల రోడ్ మార్జిన్ మార్కెట్, ఓపెన్ స్టాల్స్ సుధా హెూటల్ వెనుక, ఓపెన్ స్టాల్స్ పెదగంట్యాడ మరియు ఓపెన్ స్టాల్స్ ఈ-సేవ ప్రక్కన వడ్లపూడి మార్కెట్ నందు మరియు రోజు వారి వారపు సంతల్లో రోడ్డు మార్జిన్ నందు వ్యాపారం చేయు వర్తకదారుల నుండి రోజు వారి అశీలు వసూలుకు గుత్త ఇచ్చుటకు గాను తేది: 17-10-2025 న జీవీఎంసీ జోన్-6 గాజువాక కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 6వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# కోర్ట్ తీర్పు ముందుగానే చెప్పిన లక్కోజీ



**విశాఖపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ జీవో పై కోర్టు స్టే విధింపు పై ముందుగానే ప్రముఖ వాస్తు జ్యోతిష్య పండితులు విశ్వకర్మ లక్కోజు శివరామ చెప్పారు. ఈ జీవో ను నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం విధితమే. అయితే ఈ జీవో కు సంబంధించి వాయిదా పడడం గాని, ప్రతికూల తీర్పు వెలువడే అవకాశం ఉంటాందని లక్కోజు శివరామ ముందుగానే జోష్యం చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ముహూర్తం , ఇతర అంశాలను పరిశీలించి తాను ముందుగానే కోర్టు తీర్పు అంశాలకు సంబంధించి చెప్పడం జరిగిందని ఆయన వివరించారు. రాబోవు కాలంలో కూడా తెలంగాణ ప్రభుత్వానికి ప్రతికూలంగా కోర్టు తీర్పులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని శివరామ తెలిపారు. గతంలో కూడా శివరామ ముందుగా నే చెప్పిన అనేక అంశాలు జరిగాయి.




## ప్రపంచ వేదికపై భారత ప్రజాస్వామ్య వైభవాన్ని చాటిచెప్పిన

### : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పటిష్టమైనదని, ప్రజలే ఇక్కడ సార్వభౌములని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు అన్నారు. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరుగుతున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో భాగంగా గురువారం జరిగిన "పార్లమెంటరీ స్క్రుటినీ ఫర్ ఇంప్రూవ్డ్ డెమోక్రసీ" అనే అంశంపై ఆయన కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 75 సంవత్సరాలుగా భారతదేశం ఒక గణతంత్ర రాజ్యంగా విజయవంతంగా కొనసాగడంలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. "ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే పాలకులు" అనే స్ఫూర్తితో రూపొందించబడిన భారత రాజ్యాంగమే మన ప్రజాస్వామ్యానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. భారత ఎన్నికల వ్యవస్థ గొప్పతనాన్ని వివరిస్తూ, "దేశంలో జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత 18 సార్వత్రిక ఎన్నికలలో దేశ ప్రజలు 8 సార్లు ప్రభుత్వాలను శాంతియుతంగా మార్చారు. ఇది భారత ఓటరుకున్న శక్తికి, ప్రజాస్వామ్య వ్యవస్థపై వారికున్న నమ్మకానికి నిదర్శనం," అని స్పీకర్ అన్నారు. భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులకు లోనవుతూ, వందకు పైగా సవరణలతో మరింత పరిణతి చెందిందని తెలిపారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు తమ పరిధిలో పనిచేస్తూ రాజ్యాంగ ఆధిక్యతను గౌరవిస్తాయని, ప్రజలే నిజమైన యజమానులని స్పష్టం చేశారు. తన ప్రసంగంలో దివంగత నేత శ్రీ నందమూరి తారక రామారావు చెప్పిన "ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనే మాటలను, మహాత్మా గాంధీ చెప్పిన ప్రజాస్వామ్య సూక్తులను స్పీకర్ ఉటంకించారు. ప్రజాప్రతినిధులు తమ ఆస్తులు, అప్పులను స్వచ్ఛందంగా ప్రకటించే పద్ధతిని తప్పనిసరి చేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు, స్పీకర్లు పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాము

### : ఎండిఓ మహేష్



**రావికమతం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలో వీధి కుక్కల వలన రాబిస్ వ్యాధి ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎండిఓ మహేష్ గురువారం తెలిపారు. మండలంలో వివిధ గ్రామాల్లో పిచ్చికుక్క స్వైర వివాహం చేసి 20 మందికి పైగా గాయపరిచిన విషయం తెలిసిందే. ఊహించని దుర్ఘటనకు సంబంధించి ఎండిఓ మహేష్ గాయాలకు గురైన బాధితులందరినీ వ్యక్తిగతంగా కలిసి క్షేమ సమాచారం కనుక్కున్నారు. వైద్యశాయం అందుతున్నది లేనిది నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి స్థానిక పీహెచ్సీకి వెళ్లి వైద్య సహాయం పై సమీక్షించారు. ఇంకను పిచ్చికుక్క గాయపరిచిన వారు ఎవరైనా ఉంటే తెలియజేయాలని అన్ని గ్రామాల్లో దండోరాయించారు. గురువారం పిచ్చికుక్క గాయపరిచిన రెండు వీధి కుక్కలను గుర్తించి వాటికీ వ్యాక్సిన్ వేయించారు. పెంపుడు పశువులను పిచ్చికుక్క గాయపరిచిన యెడల సమాచారం తెలియజేయాలని కోరారు.

# పిచ్చి కుక్క స్వైర విహారం 20 మందికి గాయాలు



**రావికమతం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ గ్రామాల్లో గురువారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి 20 మందికి పైగా గాయపరిచింది వీరిలో పసిపిల్లలు, విద్యార్థులు, మహిళలు కూడా ఉన్నారు. మేడివాడ గర్నికం రావికమతం నాగన్నపాలెం గ్రామాలలో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. రావికమతం బీసీ బాలికల వసతి గృహంలోకి ప్రవేశించి విద్యార్థినిలను గాయపరిచింది. నాగన్నపాలెంలో పసిపిల్ల వాడి చెవి కొరికింది. కాన్వెంట్ కు వెళ్లేందుకు వాహనం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులను సైతం గాయపరిచింది. వీరందరూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చారు. వీరిలో వివరంగా గాయపడ్డ వారికి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వెళ్లాలని సిఫార్చేసి మిగిలిన వారికి ఇక్కడ వైద్య సహాయం అందించారు. తాసిల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో మహేష్ తదితరులు పిచ్చికుక్క స్వైర విహారం పై ఆరా తీశారు.

# దళితులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

### - గో బ్యాక్ జగన్ అంటూ దళిత సంఘాలు తీవ్ర నిరసన



**నర్సీపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనను వ్యతిరేకిస్తూ దళిత సంఘాలు తీవ్ర నిరసన చేపట్టాయి. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, 'గో బ్యాక్ జగన్' అంటూ నినాదాలతో తమ ఆందోళనను వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా దళిత నాయకుడు మరిదయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దళితులకు తీవ్ర అన్యాయం చేసి ఎంతోమంది ప్రాణాలు తీసిన వైసిపి ప్రభుత్వం దళిత సామాజిక వర్గాన్ని బడుగు బలహీన వర్గాల్ని హీనంగా చూసిందని అన్యాయాలు అక్రమాలతో దళితుల కు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోకుండా చేసిందని దళిత నాయకులు అన్నారు మాకవరపాలెం మండలంలో నిర్మించతల పెట్టిన మెడికల్ కాలేజీ పనులు ముందుకు సాగడం లేదని, నిర్మాణ ప్రాంతం తుప్పలతో నిండిపోయిందని ఆరోపించారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్న కాలేజీని చూపి, అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయని చెప్పి ప్రజలను మోసం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి ఇక్కడికి వస్తున్నారు, అని ఆయన విమర్శించారు. "దళిత డాక్టర్ సుధాకర్‌ను హింసించి చంపి దళితుల మనోభావాలు దెబ్బతీసిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈరోజు మీరు నర్సీపట్నంలో ఎలా అడుగు పెడతారు?అని ప్రశ్నించారు. కడప జిల్లాకు సమీపంలోని చిత్తూరు జిల్లాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేస్తే, కనీసం అక్కడి దళితులను పరామర్శించడానికి వెళ్లని మాజీ ముఖ్యమంత్రి, ఇప్పుడు నర్సీపట్నంలో ఫేక్ మెడికల్ కాలేజీ, ఫేక్ జీవోలతో ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నారని మండిపడ్డారు. "అసలు మెడికల్ కాలేజీ కట్టడానికి మీకు అనుమతి ఉందా? దొంగ జీవోలన్నీ చూపిస్తూ ఏ మొహం పెట్టుకొని నర్సీపట్నం వస్తున్నారు?" అని వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ పలువురు దళిత సంఘాల నాయకులు భారీ సంఖ్యలో, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ మూడు కొండల సాగు రైతుల్ని ఆదుకుంటాం ఆందోళన చెందవద్దు కూటమి నాయకులు



**వి మాడుగుల, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం ఓమ్మలి, కేవల్లాపురం, పొంగలిపాక సర్వే నెంబర్లతో కూడి ఉన్న ఊర్లోవ కొండ, నాగల్ల కొండ, కొప్పు కొండమ్మ కొండ సర్వే నెంబర్లలో డి ఫారం పట్టాలు పొందిన రైతుల సమస్యలు పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ ద్వారా కృషి చేస్తున్నట్టు కూటమి నాయకులు తెలిపారు. గురువారం సాయంత్రం మాడుగుల పి ఆర్ అతిథిగృహం వద్ద ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు ప్రధాన కార్యదర్శ పుప్పాల రమేష్ , కూటమి నాయకులు మాట్లాడుతూ..ఈ విషయంలో ఆయా రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఈ మూడు కొండలపై 469 మంది రైతులకు 654. 47 ఎకరాల డి ఫారం భూములు అందజేశారని, అయితే నేటికీ వారి భూముల వివరాలు కానీ రైతుల పేర్లు గాని వెబ్ ల్యాండ్ లో నమోదు కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు అన్నారు. అందువలన ప్రభుత్వపరమైన సౌకర్యాలు కానీ బ్యాంకు రుణాలు గాని పొందలేకపోతున్నారని చెప్పారు. ఈ విషయాన్ని తాము స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ దృష్టిలో పెట్టామని జిల్లా కలెక్టర్ కూడా వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2010 2011 నుంచి 12 మధ్యకాలంలో వీరికి డిఫారం పట్టాలు అందజేశారని, అయితే 2009..14 మధ్య గల కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కొండలపై సర్వేలు నిర్వహించకుండా సక్రమంగా విస్తీర్ణం పరిశీలించకుండా హడావిడిగా పట్టాలివ్వడం వల్ల ఈ సమస్య ఎదురయిందనీ చెప్పారు. సుమారు 14 ఏళ్లుగా వారు పోరాటాలు చేస్తూ ఉన్నారని చెప్పారు. వారి భూములకు డీ పట్టాలు ఇచ్చి పాస్ పుస్తకాలు అందించినప్పటికీ, ఆయా గ్రామాల సర్వే నెంబర్లలో గల భూములు విస్తీర్ణం కన్నా అధిక విస్తీర్ణం ఉండడంతో ఆ భూములు ఆన్లైన్ చేయడం వీలుపడలేదన్నారు. అయితే ఈ విషయంలో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వీలైనంత త్వరగా వారి సమస్య పరిష్కారం చేసే విధంగా ఎమ్మెల్యే ద్వారా జిల్లా కలెక్టర్ ద్వారా చర్యలు తీసుకుంటామని రైతులు ఆందోళన చెందవద్దని కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు కింతలి కోపరేటివ్ అధ్యక్షులు ఉండూరు దేముడు, మండల సతీష్, పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, నాయన సత్యనారాయణ, సర్పంచ్ చారుమతి దేవి చామంతు ల జయరాం మజ్జి, బాబ్జి, వమ్మల్లి సర్పంచ్ సుంకురు సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు అప్పలనాయుడు మృతి

### - నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



**దేవరాపల్లి, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** బోయిలకింతాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త తుంపాల అప్పలనాయుడు అనారోగ్యంతో గురువారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల పూర్వపు అధ్యక్షుడు, రావికమతం మండల పార్టీ పరిశీలకుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, అప్పలనాయుడు పార్థవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో సీనియర్ కార్యకర్తగా గుర్తింపు తెచ్చుకొని, రైవాడ జలాశయం కలిగొట్ల కెనాల్ డైరెక్టర్ గా కూడా కొనసాగినట్లు గుర్తు చేసుకున్నారు. అప్పలనాయుడు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట కొమర బాబురావు, గోరపల్లి త్రిమూర్తులు, అడప ఈశ్వరరావు, తుంపాల ప్రసాద్, దాసరి వెంకునాయుడు, కడియం నాగేశ్వరరావు, బండారు శ్రీరామ్మూర్తి తదితరులు ఉన్నారు.




## రీసర్వేతో మీ భూములు భద్రం

**– రైతులకు హితబోధ చేసిన తహశీల్దారు రాధాకృష్ణ**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రీ సర్వే ద్వారా మీ భూములు వివరాలు పూర్తిగా తెలియడంతో పాటు, అక్రమణకు గురికాకుండా భద్రంగా ఉంటాయని తహశీల్దారు రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం మండలం అంపిలి గ్రామంలో భూములు రీ సర్వే కార్యక్రమాన్ని తహశీల్దారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రీ సర్వేను సహకరించాలని, రీ సర్వేతో ఈ భూములపై పూర్తి హక్కుల వివరాలు మీకు తెలుస్తాయని వివరించారు. గతంలో దొర్లిన తప్పులు సరి చేయడంతోపాటు, రీ సర్వే హక్కుదారునికి శ్రీరామరక్షగా పని చేస్తోందని వివరించారు. క్షేత్ర స్థాయిలో రీ సర్వే సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తహశీల్దారు గుర్తించి, పలు సూచనలు చేశారు.

## బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం : ఫ్యాప్టో



**సీతానగరం అక్టోబర్ 9 మేజర్ న్యూస్ :** విద్యారంగంలో బోధ నేతర కార్యక్రమాలు ఎక్కువ కావడం వలన బోధన సమయం హరించుకుపోతున్నందువలన ఈనెల 10వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పిలుపుమేరకు బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని సీతానగరం మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య తెలిపింది. సీతానగరం మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈరోజు మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఎంఈఓ లకు మెమొరాండం సమర్పించారు. మెమోరాండంలో ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన పనులు మాత్రమే చేస్తామని మిగతా బోధనేతర కార్యక్రమాలన్నిటినీ బహిష్కరిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి బోధ నేతర కార్యక్రమాల రద్దుకు తగు నిర్ణయం తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఫ్యాప్టో నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా ఫ్యాప్టో అధ్యక్షులు పువ్వల కూర్మినాయుడు, యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి బొత్స ప్రసాదరావు, ఏపీటీఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సల్ల సత్యం నాయుడు మరియు మండలానికి చెందిన అనేకమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీఎం జన్ మాన్ కార్యక్రమంపై గ్రామసభ

**– ఎంపీడీవో జి.పైడితల్లి**

**– సర్పంచ్ రాయల పోలమ్మ ఆధ్వర్యంలో సభ**



**గరుగుబిల్లి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి జన్ మాన్ కార్యక్రమంలో భాగంగా అరులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి అన్నారు. మండల పరిధిలోని శివ్వాం పంచాయతీ పరిధిలోని సీమలవాని వలస గ్రామంలో పిఎం జన్‌మాన్ కార్యక్రమంపై గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయల పోలమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మాన్ కార్యక్రమా నికి సంబంధించి ఇప్పటికే మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించడం జరిగిందని పేర్కొన్నా రు. ఇందులో పథకాలు మంజూరుకు సంబంధించి అర్హులైన వారిని గుర్తిం చామన్నారు. ఈసమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయల పోల మ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్, రాయల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సిద్ధాంతాలపై దాడి క్షమించరానిది

**– నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



**పార్వతీపురం, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతోనే వైసిపి పేటియం గాళ్లు అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేశారని, అది అంబేద్కర్ సిద్ధాంతాలపై దాడిని అది క్షమించరాని నేరమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహంకి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాలభిషేకం, పూలభిషేకం చేసి నిరసన తెలియజేశారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో వైసిపి పేటీయం గాళ్లు అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన ఘటనను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల కోసం పోరాడి వారికి సమాజంలో ప్రత్యేక స్థానం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని ఎమ్మెల్యే అన్నారు. దళితుల దృష్టిలో దేవునితో



సమానుడైన అంబేద్కర్ ని అవమానం జరిగిందని అది జాతీయ అవమానంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మోడల్ ఫాదర్ ఆఫ్ ఇండియాగా గుర్తింపబడ్డ ఆయన సిద్ధాంతాలు ఆశయాలు పై జరిగిన దాడిని తీవ్ర స్థాయిలో ఖండిస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంది గానీ రాజారెడ్డి రాజ్యాంగం నడవదని, జగన్మోహన్ రెడ్డి దీనిని గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఇటువంటి చర్యలు సహించరానివని అన్నారు. ప్రజలిచ్చిన తీర్పుని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు అనేక అకృత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. సమాజంలో దళితులకు న్యాయం జరుగుతుందంటే అది అంబేద్కర్ పుణ్యమే అని అటువంటి వ్యక్తి విగ్రహాన్ని దహనం చేసేంత నీచానికి ఒడి కట్టడం సరికాదన్నారు. జగన్ జాతీయ దళిత ద్రోహిగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే దళితులంతా తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం : ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో వీరఘట్టం మండలంకి చెందిన లబ్ధిదారునికి అనారోగ్య కారణముగా, అత్యవసరంగా జరిగిన వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది "సీఎం రిలీఫ్ ఫండ్" నుండి వచ్చిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ అందజేశారు. పాలకొండ నియోజకవర్గంలో గల వీరఘట్టం మండలం సంత నర్సీపురం గ్రామానికి చెందిన కర్రి శ్రీరాముల నాయుడుకి రూ.44,182 రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. పాలకొండ నియోజకవర్గంలో గల వీరఘట్టం మండలం చిట్టపుడివలస గ్రామానికి చెందిన బుడ్డి జగన్నాధరావు కి రూ.50,000 రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది, సకాలంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా... పేదల ప్రాణాలతో చెలగాటం ఆడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోంది. ఇది పేదల ప్రభుత్వం..వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 104 వాహనాన్ని జిల్లా మేనేజర్ ఆకస్మిక తనిఖీ



**సీతంపేట అక్టోబర్ 9 మేజర్ న్యూస్ :** సీతంపేట మండలం లో 104 వాహనం వైద్య సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని 104 జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణ అన్నారు. గురువారం సీతంపేట మండలం కుసిమి పి. హెచ్ సి లో ఉన్న 104 వాహనంలో ఎక్విప్మెంట్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. పలు వివరాలను అడిగి వాహనంలో అన్ని రికార్డులు, మందుల లభ్యతను పరిశీలించారు. వాహనాన్ని తనిఖీ చేసి, పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలకు ఎటువంటి మందులు కొరత లేకుండా చూసుకోవాలని అలాగే వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి ఏదయినా మేజర్ ప్రాబ్లమ్స్ ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని, తీసుకుని వచ్చినట్లైతే వెంటనే అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది ఉన్నారు.

# ఆదాయ వనరులు పెంపుదలతో గ్రామాలు అభివృద్ధి : ఎంపీడీఓ రామకృష్ణ రాజు





**నెల్లిమర్ల, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీలు తమ సొంత ఆదాయ వనరులు సమృద్ధిగా పెంచుకోవడం ద్వారా అభివృద్ధి పథంలో నడిపించవచ్చునని ఎంపీడీవో రామకృష్ణరాజు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గ్రామపంచాయతీల్లో సొంత ఆదాయ వనరుల పెంపుపై శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ముందుగా ప్రతి గ్రామపంచాయతీలో ఆదాయాన్నిచ్చే సొంత వనరులను గుర్తించాలన్నారు. వాటిని సక్రమంగా వినియోగించుకుని, పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఆదాయ వనరులు పెంచుకునే అంశాలను రిసోర్స్ పర్సన్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ జగన్నాథ్, కార్యాలయ ఏఓ సుదర్శనం పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు : బహుమతి ప్రదానం ఎంఇఓ చంద్ర శేఖర్



**మెరకముడిదాం అక్టోబరు 9 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలం లోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు, కేజీబీవి, ఏపీ మోడల్ స్కూల్ లో చదువుకొనే 8, 9,10 తరగతుల విద్యార్థులకు మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడపిల్లను కాపాడుకుందాం "అనే అంశం పై మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు లను ఎంఇఓ చంద్ర శేఖర్ ఆద్వర్యంలో నిర్వహించారు. వ్యాసరచనలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని ఆర్.లిఖిత ప్రథమస్థానంలోనూ, మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని ఎల్.రూపావతి, ద్వితీయ స్థానములోనూ, గోపన్న వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.రాజ్యలక్ష్మి, తృతీయ స్థానములోనూ నిలిచారని మండల విద్యా శాఖాధికారి 1 ఎం.చంద్ర శేఖర్ తెలిపారు. అదేవిధంగా చిత్రలేఖనం పోటీలో బిల్లలవలస పాఠశాల లో 10 వ తరగతి చదువుకున్న బి.మణిప్రియ ప్రథమ స్థానంలోనూ, మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎ.లిఖిత ద్వితీయ స్థానములోనూ, ఇప్పలవలస పాఠశాలల్లో 7 వ తరగతి చదువుతున్న ఎం.వాసు, తృతీయ స్థానం లోనూ నిలిచారని ఎంఇఓ చంద్ర శేఖర్ అన్నారు.వక్తృత్వం పోటీలోఏపి మోడల్ స్కూల్‌కు చెందిన డి .వెంకటేష్, ప్రథమ స్థానంలో కె.అరుణ, గోపన్నవలస పాఠశాలకు చెందిన విద్యార్థిని ద్వితీయ స్థానంలోనూ, మెరక ముడిదాం పాఠశాలకు చెందిన యు. మీనాక్షి తృతీయ బహుమతులు గెలుపొందిరి. విజేతలు అందరికీ బహుమతులు ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎంఇఓ చంద్ర శేఖర్‌తో పాటు మెరకముడిదాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకుని గ్రామాలను అభివృద్ధి చేయాలి



**బాడంగి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆకులకట్ట గ్రామం జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ అవార్డును అందుకుంది. ఈ ఘనతను స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ్ దివాస్ కార్యక్రమంలో సాధించింది, దీనితోపాటు ముగడ తెంటువలస గ్రామాల క్లాప్ మిత్రులకు,ముగడ ఎస్ హెచ్ జి సభ్యులు కూడా ఈ అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు బాడంగి మండలానికి మొత్తంగా మూడు అవార్డులు వచ్చాయి అని ఇది సంతోషదాయకమైన విషయమని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ అన్నారు.

గురువారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఆకుల కట్ట సర్పంచ్ యు.సత్యనారాయణ తో పాటు మిగిలిన రెండు అవార్డులు పొందిన వారిని కూడా ఎంపీడీవో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేసి"గ్రామంలోని పరిశుభ్రత, పారిశుధ్యం, పచ్చదనం, వ్యర్థాల నిర్వహణలో నూతన పద్ధతులు అవలంబించడంతో ఈ గుర్తింపు దక్కింది, సమిష్టి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది," అని ఆయన తెలిపారు వారిని ఆదర్శంగా తీసుకొని మండలంలోని మిగిలిన పంచాయతీలు కూడా వారిలాగా అభివృద్ధి చేసి అవార్డులు పొందాలి అని ఆయన అన్నారు.

## బొబ్బిలి మున్సిపల్ చైర్మన్, కమీషనర్‌ను
# అభినందించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, అక్టోబర్9 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విజయ వాడలో ఈనెల 6న స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ప్రధానం చేశారు. స్వచ్ఛత కార్యక్రమాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన మున్సిపాలిటీలకు, పంచాయితీలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ఇవ్వగా, బొబ్బిలి పట్టణం స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డుకి ఎంపికైనది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ అవార్డును మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్ మరియు కమీషనర్ ఎల్.రామలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన)ని చైర్మన్ మరియు కమీషనర్ మర్యాదపూర్వకంగా కలువగా, ఎమ్మెల్యే చైర్మన్ శరత్ , కమీషనర్ రామలక్ష్మిని మరియు సిబ్బందిని అభినందించారు.

# గ్లోబల్ వ్యూ స్కూల్ విద్యార్థులకు బహుమతులు




**రామభద్రపురం, అక్టోబరు 8 మేజర్ న్యూస్ :** ప్రపంచ అంతరిక్ష వారోత్సవం సందర్భంగా బుధవారం బొబ్బిలి ఆర్ఎస్ఆర్కే రంగారావు కళాశాలలో ఏర్పాటు చేసిన ఎస్సై రైటింగ్ కాంపిటేషన్లో రామభద్రపురం గ్లోబల్ వ్యూ స్కూల్ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. 7,8 తరగతుల విభాగాల్లో కోమలి ప్రథమ స్థానంలో నిలవగా, 9,10వ తరగతుల విభాగాల్లో వివిఎన్. ఛరీష్మా ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. వీరిని గ్లోబల్ పాఠశాల చైర్మన్ పోల వెంకటరమణ, కరస్పాండెంట్ పోల చంద్రమోహన్, ఉపాధ్యాయులు అభినందించారు.

# బాడంగిలో పంటకోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం



**బాడంగి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఎంఎఓ జి.సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు పంటకోత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా వచ్చిన సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం. మధుసూదన్ పంటకోత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మండల గణాంకాధికారి రజనీ పంటకోత ప్రయోగాల విధివిధానాలను వివరించి, రైతులతో అనుసంధానమై సరైన సమయంలో ప్రయోగాలు నిర్వహించాలన్నారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రతినిధి శ్రీమంతు కూడా పాల్గొని సూచనలు ఇచ్చారు. వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్ ప్రతి పంటకోత ప్రయోగాన్ని రైతులు పంటలు కోసే సమయంలో చేసి, దిగుబడులను కచ్చితంగా ఆప్ ద్వారా సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో 14 రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# రసాయన రహిత సాగు పద్ధతులతో రైతులకు ఎంతో మేలు



**బాడంగి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులతో పంట సాగు పద్ధతులు అవలంబించాలని ఎంటి శ్రీను, ఎల్‌వన్ పి.సూర్యలక్ష్మి అన్నారు గురువారం వారి ఆధ్వర్యంలోబొబ్బిలి మండలంలోని గొల్లపల్లి యూనిట్ పరిధిలోని ఎం.బూర్జు వలస గ్రామంలో 400 లీటర్ల పలు పత్ర ద్రావణం తయారీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ, పలు పత్ర ద్రావణం తయారీ విధానం, దాని ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసీఆర్ పి లు కన్నం నాయుడు, శ్రీరామ్, రాధా, సత్యవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులను రసాయన రహిత సాగు పద్ధతులు అవలంబించాలని, పలు పత్ర ద్రావణం వలన పంటలు రోగ నిరోధకత పొందుతాయని దీనివలన రైతులకు ఎంతో మేలని సూచించారు.

# బాడంగిలో ఉపాధి హామీ పథకం పనులపై గ్రామసభ



**బాడంగి, అక్టోబర్ 9 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి గ్రామసభ బాడంగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కండి రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగానిర్వహించబడింది ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్ రామకృష్ణ, జెడ్‌పీటీసీ రామారావు, పి.ఎస్ ఎం ధనుంజయ నాయుడు ఎంజీఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వేతన దారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ హార్టికల్చర్, ఫార్మ్ పాండ్స్, కంపోస్టు పిట్స్, రింగ్, బౌండరీ ట్రెంచ్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వ్యక్తిగత పనులను కూడా గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఈకేవైసీ నమోదు ప్రక్రియను ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా పూర్తి చేయాలని కోరారు.

## పైడితల్లి ఆలయ పునర్‌నిర్మాణ పనులు ప్రారంభం

**– రూ.కోటి, 80 లక్షలతో ఆలయ అభివృద్ధి**

**– శంకుస్థాపన చేసిన ఆలయ ధర్మకర్త, గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు**



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబరు 9 మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర ఇల వేలుపు శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. సుమారు రూ.కోటి, 80 లక్షల సిడిఎఫ్ నిధులతో చేపట్టనున్న పునర్ నిర్మాణ పనులకు, మాన్సాస్ ఛైర్మన్, ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్‌గజపతిరాజు గురువారం శంకుస్థాపన చేశారు. ఆయన సతీసమేతంగా హాజరై, శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఆయనకు ఆలయ అధికారులు అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులనాయుడు, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఆలయ ఈఓ కె.శిరీష, ఇతర అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, పలువురు కూటమి పార్టీల నాయుకులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రముఖులంతా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

### మండల విద్యాశాఖ అధికారికి మెమోరాండం అందజేసిన నాయకులు



**బొబ్బిలి, అక్టోబర్ 09: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఫ్యాప్టో సంఘం ఇచ్చిన పిలుపు మేరకు పైన ఇవ్వ బడిన కార్యక్రమాలను రేపటి నుండి బహిష్కరిస్తున్నట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు. ఈమేరకు ఎంఇఓ1 సిహెచ్ రమేష్ కుమార్‌కు గురువారం మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కె.జోగారావు, ఎన్. వెంకట నాయుడు,సి హెచ్ రామారావు,పి.బి.ఎం.మహేష్, వి.గోపాలకృష్ణ మూర్తి పాల్గొన్నారు.

### కలరా, నీళ్ల విరోచనాలు బారినపడకుండా ముందస్తు జాగ్రత్తలు

**– కమిషనర్ నల్లనయ్య**



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** నగరంలో కలరా, నీళ్లవిరోచనాలు బారిన పడకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సూచించారు. కలరా అనేది విబ్రియ అనే బ్యాక్టీరియా వల్ల సోకుతుందన్నారు. ఇది కలుషితమైన నీరు మరియు ఆహారం వల్ల సంక్రమించే అవకాశం ఉందన్నారు. నీటి ద్వారా వ్యాపించే వ్యాధి అయినందున నివారణ చర్యలు తీసుకోకపోతే వేగంగా విస్తరించే అవకాశం కూడా ఉంటుందన్నారు. అందువల్ల కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని చెప్పారు. ఆహారం తీసుకునే ముందు తర్వాత చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. వ్యక్తిగత మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్యుని పర్యవేక్షలో పూర్తిగా చికిత్స తీసుకోవడం అత్యవసరమని చెప్పారు. ప్రజలు పై జాగ్రత్తలను పాటించాలని ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలి

**– కాలం చెల్లిన కందిపప్పు పేకెట్లు వాడకంపై ఆగ్రహం – రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సీహెచ్.విజయప్రతాప్ రెడ్డి**



**రామభద్రపురం, అక్టోబరు 9 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ వసతి గృహాలు, మధ్యాహ్నం భోజన పథకం, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు ఆహారం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సీహెచ్. విజయప్రతాప్ రెడ్డి ఆదేశించారు. మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని పాఠశాలల్లో మెనూ సక్రమంగా అమలు జరగడం సంతృప్తి నిచ్చిందని అన్నారు. అలాగే వారానికి రెండుసార్లు గుడ్లు కూడా అందించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆహార భద్రతా చట్టం కింద పక్కాగా పిల్లలకు మెరుగైన పౌష్టికాహారం అందివ్వాలన్నారు. అధికారులు తరచూ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంపై తనిఖీలు నిర్వహిస్తూ ఉండడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. అయితే బొబ్బిలి మండలం పారాది హైస్కూల్లో ఫోర్టిఫైడ్ రైస్ను గెంజి వార్చకుండా పిల్లలకు అన్నం పెట్టడం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలిక్ ఆసిడ్ ఉంటుందని అన్నారు. అలాగే స్థానిక అంగన్వాడీ కేంద్రంలో కందిపప్పు, ఎక్స్పైరీ అవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివలన ఫుడ్ పాయిజన్ అయి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. దీనిపై పౌరసరఫరాల అధికారిని వివరణ అడిగారు. ఎక్స్పైరీ అయిన 8 పేకెట్ల కందిపప్పును స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఐసీడీఎస్ పీవో వరాలమ్మను ఆదేశించారు. అనంతరం బూసాయ వలస కస్తూరిబా పాఠశాలను పరిశీలించి విద్యార్థినిలతో మాట్లాడారు. ఏయే ఆహారం అందిస్తున్నారో అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం మెనూలో ఉప్మా కాకుండా వేరే టిఫిన్ పెట్టాలని పిల్లలు ఆయన దృష్టికి తెచ్చారు. ఆహారం నాణ్యతను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 42 రకాల ఫుడ్ ఐటమ్స్ ప్రతీవారం విద్యార్థులకు అందించాలని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న ఈ ఆహార వస్తువులు రేట్లు పెంచడానికి ప్రభుత్వానికి ప్రతిపాదన చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ హెచ్ఎటీ సాయికృష్ణ, మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరువ ఎలప్రసాద్, అంగన్వాడి సూపర్‌వైజాలు సూర్యకుమార్ కృష్ణ.కుమార్ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షం నీరు, మురుగునీరు నిల్వ లేకుండా చూడాలి

**ఎమినిటీస్ సెక్రటరీలకు కమిషనర్ నల్లనయ్య ఆదేశం**



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 9: మేజర్ న్యూస్ :** నగర పరిధిలో వర్షపు నీరు, మురికి నీరు ప్రవాహానికి అవసరమైన కాలువల పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి నివేదికలను సిద్ధం చేయాలని ఎమినిటీస్ కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈరోజు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశానుసారం మూడు ప్రధాన అంశాలను పరిగణలోకి తీసుకొని కాలువల విస్తీర్ణానికి తగు నివేదికలు సిద్ధం చేయాలన్నారు. తొలి ప్రధాన్యతాంశంగా అత్యవసరమైన నీటి ప్రవాహానికి అవసరమైన కాలువల ఏర్పాటును గుర్తించాలన్నారు. రెండవ ప్రాధాన్యతాంశంగా మురికివాడలు, జన సమ్మర్థం ఎక్కువగా ఉన్న నివాసాల ప్రాంతాలలో కాలువల అవసరాన్ని గుర్తించాలన్నారు.

మూడవ ప్రాధాన్యత అంశంగా శివారు ప్రాంతాలు, వీలీన ప్రాంతాలలో అవసరమైన కాలువల గురించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. రానున్న రోజుల్లో వర్షపు నీటి నిలువకు గాని, మురికినీరు రహదారులపై ప్రవహించడానికి వీలు లేకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టబోతుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రాథమిక నివేదికలు తయారుచేసి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఈఈ ప్రసాద్, డిఇ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, అక్టోబర్ 09, మేజర్ న్యూస్ :** ఈ ఖరీఫ్‌కు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, పంట కొనుగోళ్ళకు అవసరమగు ఏర్పాట్ల తో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. జిల్లా స్థాయి సేకరణ కమిటీ సమావేశం కలేక్టరేర్ సమావేశ మందిరంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి, గ్రామ స్థాయి కమిటీలను కూడా వెంటనే ఏర్పాటు చేయాలనీ సూచించారు. వ్యవసాయ శాఖ వారు పంట వెరైటీ , దిగుబడి వచ్చే సమయం, సేకరణ పై మండల స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది కి శిక్షణ లు పూర్తి చేయాలనీ, మద్దతు ధర , ట్రక్ షీట్ విధానం , తదితర అంశాల పై విస్తృతంగా ప్రచారం గావించాలన్నారు. ఆర్.ఎస్.కే ల తో మాపింగ్, రైతుల రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలనీ తెలిపారు. పౌర సరఫరాల అధికారి మిల్లులను ట్యాగ్ చేయడం , బ్యాంకు గ్యారంటీ లను తీసుకోవడం, అన్ని మిల్లుల పని చేస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయడం , సి.ఎస్.డి.టి లకు శిక్షణ పూర్తి చేయడం వంటి కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. సేకరణ కు అవసరమగు మెటీరియల్ ను సరఫరా చేయడం , చెక్ పోస్టు లను ఏర్పాటు చేయడం , వర్షాలు పడితే టార్పాలీన్ సరఫరా చేయడానికి మండల కెంద్రాల్లో సిద్ధం చేయాలనీ మార్కెటింగ్ ఏ.డి కు సూచించారు. ప్రాథమిక సహకార సంఘాల ద్వారా కొనుగోళ్ళు చేయడానికి 57 సొసైటీ లు సిద్ధంగా ఉన్నాయని, వారికీ శిక్షణ పూర్తి చేసుకోవాలని తెలిపారు. వాహనాలకు జి.పి.ఎస్ ఏర్పాటు చేయడం , తూకపు యంత్రాలను ఏర్పాటు చేయడం , హమలీలను గుర్తించడం ఆయా శాఖలు వెంటనే చేయాలన్నారు. మిల్లర్ల నుండి, రైతుల నుండి చిరగని గోనె సంచులను సేకరించడం, గిడ్డంగులను సిద్ధం చేయడం వంటి పనుల పై కూడా దృష్టి పెట్టాలని, ధాన్యం సేకరణకు అవసరమగు షెడ్యూల్ వేసుకొని, అన్ని పనులను అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలనీ సూచించారు. సంయుక్త కలెక్టర్ సేథు మాధవన్ మాట్లాడుతూ గత ఏడాది సేకరణ లో తలెత్తిన సమస్యల పై వివరించారు. 159 మిల్లులు పని చేసాయని, ఈ ఏడాది 158 మాత్రమే పని చేస్తున్నాయని తెలిపారు. ఆర్.ఎస్.కే లను వాటి పరిధి లో వచ్చే పంటను బట్టి ఏ,బి,సిలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం లో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ బొడ్డేపల్లి శాంతి, ఆర్.డి.ఓ లు కీర్తి, రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి భారతి, జిల్లా సహకార అద్ధికారి రమేష్, ఏ.డి మార్కెటింగ్ రవి కిరణ్ , మిల్లర్ల , రైతు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న చైర్మెన్ రాంబార్కి శరత్



బొబ్బిలి, అక్టోబర్ 09: మేజర్ న్యూస్ : బొబ్బిలి నియోజకవర్గ శాసన సభ్యులు బేబినాయన ఆదేశాలతో మున్సిపల్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ గురువారం పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమమునకు శంకుస్థాపన చేశారు. ముందుగా టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు గెంబలి శ్రీనివాస రావు మరియు 14 వ వార్డు పెద్దలు సదరు వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయుటకు విచ్చేసిన గౌరవ చైర్ పర్సన్ వారికి దుశ్శాలువతో సత్కరించారు. ఈ మేరకు 14వ వార్డు సింగారపు వీధి ఆర్చి నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు సి సి, డ్రైన్ మరియు గట్టు నిర్మాణం చేయుటకు అంచనా వ్యయం 12 లక్షలు తో శంఖుస్థాపన చేయుట జరిగింది. బొబ్బిలి పట్టణ అభివృద్ధికి శంఖుస్థాపన చేసిన పనిని వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్లు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్‌లు, ఇతర వార్డు పెద్దలు మరియు టి.డి.పి నాయకులు హాజరయ్యారు.

## మరిన్ని ప్రశంసలు అవార్డులు పొందాలి : కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు

బొబ్బిలి, అక్టోబర్ 09: మేజర్ న్యూస్ : ఈ నెల 6న జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛత అవార్డుల కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ ప్రభుత్వ కార్యాలయంగా బొబ్బిలి ఉప ఖజానా కార్యాలయం ఎంపికైన నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు హెూమ్ మినిస్టర్ అనిత, కొండపల్లి శ్రీనివాసరావు, కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసపత్రము అభినందన జ్ఞాపికను అందుకున్న సందర్భంగా బొబ్బిలి ఉపఖజానాధి కారి పి వి పద్మనాభం ను గురువారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించిన కారుణ్య ఫౌండేషన్ సంస్థ చైర్మన్ జెసి రాజు సభ్యులు జిసిహెచ్‌జి శర్మ, కె.రామ కృష్ణ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ఉద్యోగులకు ఉన్నతమైన సేవలు అందిస్తూ రాష్ట్ర స్థాయిలో మరిన్ని ప్రశంసలు, అవార్డులు పొందాలని అభిలాషించారు.



# జీఎస్టి లేని మెడికల్ ఇన్సూరెన్స్‌లే మేలు

చీపురుపల్లి అక్టోబర్ 9 మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ సంస్కరణల నిర్ణయం వలన ప్రతి సామాన్యుడు జిఎస్టి లేని మెడికల్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలని చీపురుపల్లి ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ సుధీర్ పిలుపునిచ్చారు. గురువారం చీపురుపల్లి ఆసుపత్రి ప్రాంగణంలో స్థానిక మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జీఎస్టి పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు జరిపిన జీఎస్టి కారణంగా ప్రస్తుతం అన్ని రకాల మందులు పై జీఎస్టి పూర్తిగా తగ్గించడం ముఖ్యంగా ఇన్సూరెన్స్ లపై జీఎస్టిని పూర్తిగా ఎత్తివేయడం వలన బడుగు బలహీన వర్గాలకు చక్కని అవకాశం కల్పించారని ఆయన వివరించారు.



ఈ అవకాశాన్ని అన్ని రకాల రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు అందరూ మెడికల్ ఇన్సూరెన్స్ కు జిఎస్టి పూర్తిగా లేకపోవడం వలన ఇన్సూరెన్సులకు భారీగా తగ్గినదని, అందరూ విధిగా ఉపయోగించుకుంటే జీవితానికి ఒక భరోసా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు , ఆసుపత్రి వైద్యులు తిరుపతిరావు, రాజ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ మరియు మండలంలో రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

- మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలి
- కాలం చెల్లిన కందిపప్పు పేకెట్లు వాడకంపై ఆగ్రహం
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సీహెచ్ విజయప్రతాప్ రెడ్డి

బొబ్బిలి, అక్టోబరు 09, మేజర్ న్యూస్ : బొబ్బిలి పట్టణ, రూరల్‌లో రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ప్రభుత్వ వసతి గృహాలు, మధ్యాహ్నం భోజన పథకం, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు ఆహారం అందించాలని ఆదేశించారు. మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని పాఠశాలల్లో మెనూ సక్రమంగా అమలు జరగడం సంతృప్తి నిచ్చిందని అన్నారు. అలాగే వారానికి రెండుసార్లు గుడ్లు కూడా అందించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆహార భద్రతా చట్టం కింద పక్కాగా పిల్లలకు మెరుగైన పౌష్టికాహారం అందివ్వాలన్నారు. అధికారులు తరచూ హాస్టళ్ల, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంపై తనిఖీలు నిర్వహిస్తూ ఉండడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. అయితే బొబ్బిలి మండలం పారాది హైస్కూల్లో ఫోర్టిఫైడ్ రైస్ను గెంజి వార్చకుండా పిల్లలకు అన్నం పెట్టడం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలిక్ ఆసిడ్ ఉంటుందని అన్నారు. అలాగే స్థానిక అంగన్వాడీ కేంద్రంలో కందిపప్పు, ఎక్స్పైరీ అవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీ నివలన ఫుడ్ పాయిజన్ అయి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. దీనిపై పౌరసరఫరాల అధికారిని



వివరణ అడిగారు. ఎక్స్పైరీ అయిన 8 పేకెట్ల కందిపప్పును స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఐసీడీఎస్ విజయలక్ష్మిని ఆదేశించారు. అనంతరం ఏయే ఆహారం అందిస్తున్నారో అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం మెనూలో ఉప్మా కాకుండా వేరే టిఫిన్ పెట్టాలని పిల్లలు ఆయన దృష్టికి తెచ్చారు. ఆహారం నాణ్యతను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 42 రకాల ఫుడ్ ఐటమ్స్ ప్రతీవారం విద్యార్థులకు అందించాలని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న ఈ ఆహార వస్తువుల రేట్లు పెంచడానికి ప్రభుత్వానికి ప్రతిపాదన చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తెప్పోత్సవానికి నగర పాలక సంస్థ ఏర్పాట్లు



విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 9: మేజర్ న్యూస్ : నగరంలో పెద్దచెరువులో ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న తెప్పోత్సవానికి అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నామని విజయ నగర నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఈ మేరకు ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, సిబ్బంది వనం గుడి ప్రాంతంలో ఉన్న గాడిఖానా సమీపంలో ఉన్న పెద్ద చెరువు గట్టు పరిసర ప్రాంతాల్ని శుభ్రపరచే కార్యక్రమాలను చేపట్టారు. ముఖ్యంగా తెప్పోత్సవానికి ప్రారంభ వేదికగా ఉన్న గట్టు ఇతర ప్రాంతాలలో చెత్తాచెదరాలను తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ పైడితల్లమ్మ సిరిమానులో జాతర మహోత్సవంలో ప్రజారోగ్య సిబ్బంది విశిష్ట సేవలను అందించారని అన్నారు. అదేవిధంగా తెప్పోత్స వానికి అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించి ప్రజా మన్ననలను పొందాలని అన్నారు. జాతరలు, ఉత్సవాల సమయంలో ప్రజారోగ్య పరిరక్షణే ప్రధాన అంశమని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెస్కోలో కొనసాగించాలి



చీపురుపల్లి అక్టోబర్ 9 మేజర్ న్యూస్ : చీపురుపల్లి నియోజకవర్గంలో అన్ని వర్గాల విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం ఆర్‌ఈసీఎస్‌ను పునరుద్ధరణ చెయ్యాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు కోరారు. రెస్కో కార్యాలయంలో విద్యుత్ సమస్యలపై గురువారం నిర్వహించిన వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విశ్రాంత జడ్జి సత్యనారాయణ చైర్మన్ గా వినియోగదారుల గ్రీవెన్స్ ఫోరమ్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. సుమారు 65 వేల వ్యవసాయ, గృహ విద్యుత్ కనెక్షన్స్ ఉండగా కొత్తగా మరో మూడు వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్టు తెలిపారు. గృహ విద్యుత్ కనెక్షన్లు గతంలో రెస్కో ద్వారా త్వరితగతిన మంజూరు అయ్యేవని ప్రస్తుతం ఆ పరిస్థితి ఈపీడీసీఎల్ లో లేదన్నారు. విలీనం చేయడం వలన విద్యుత్ సేవలు గతంలో మాదిరిగా వినియోగదారులకు సంతృప్తికరంగా అందటం లేదని మరల దీన్ని పునరుద్ధరణ చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఐవీవోల సమ్మె నోటీసు



చీపురుపల్లి అక్టోబర్ 9 మేజర్ న్యూస్ : విధులకు హాజరు కామంటూ వెలుగు విభాగంలో ఐవీవోలు సమ్మె నోటీసులు సంబంధిత అధికారులకు గురువారం అందజేశారు. ప్రధానంగా బకాయి వేతనాలు చెల్లించాలి, 5జి సెల్ ఫోన్స్ కి సిమ్ కార్డులు ఇవ్వాలి, పనిభారాన్ని తగ్గించాలి, కనీస వేతనాలు చెల్లించాలి, హెచ్ ఆర్ పాలసీ అమలు, రూ. పది లక్షల భీమా సౌకర్యం కల్పించాలి, రాజకీయ వేధింపులు తగ్గాలి, పదోన్నతులు కల్పించాలి తదితర డిమాండ్స్ తో వినతిపత్రం అందజేశారు.

## శ్రీ విజయ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**పాలకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ విజయ మల్టీస్పెషల్టి హాస్పిటల్ సంజీవ రక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నమంగళపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు, పాలకొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు గర్భాన సత్తిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎక్కువగా భారీ వర్షాలు కురవడంతో, ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, వాతావరణ పరిస్థితులు వల్ల ఈ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, అందుకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని గర్భాన సత్తిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మంగళాపురం గ్రామ మాజీ సర్పంచ్ కిమిడి కాశినాయుడు, జానసేనా నాయకులు గౌరనాయుడు, డాక్టర్ సాయి శంకర్ ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్,మార్కింగ్ మేనేజర్ బి.రవి, శ్రీకాంత్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం ఉచిత న్యాయ సహాయం

### – విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్న శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాల




**సీతానగరం అక్టోబర్ 9 మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ఆర్టికల్ 39(ఏ) ప్రకారం ప్రతి పౌరునికి సమాన న్యాయం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర, జిల్లా, తాలూకా, గ్రామ స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు ఉచిత న్యాయసహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు కళాశాల పొలిటిక్స్ విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఫ్రీ లీగల్ ఎయిడ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉచిత న్యాయ సహాయ సౌకర్యాన్ని కేవలం 30 శాతం ప్రజలు మాత్రమే వినియోగిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది సత్యనారాయణ పాణిగ్రాహి విద్యార్థులకు ఉచిత న్యాయ సహాయ పద్ధతులపై పూర్తి వివరాలు తెలియజేసి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఎన్ఎఎల్ఎస్ఏ, ఎస్ఎల్ఎస్ఏ, డిఎల్ఎస్ఏలతో పాటు గ్రామస్థాయిలో, కళాశాల స్థాయిలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు ఏర్పాటై ఉచిత న్యాయ సలహాలు అందిస్తున్నట్లు తెలిపారు. పేదలకు, ఎస్సీ, ఎస్టీలకు, మహిళలు, పిల్లలు, కార్మికులు, నిరుద్యోగులు, జైల్లో ఖైదీలు, ప్రకృతి విపత్తులు, హింస కారణంగా బాధితులైన వారికి ఈ ఉచిత న్యాయ సాయం అందిస్తారని చెప్పారు. ప్రభుత్వం ఉచిత న్యాయవాదులను నియమించి, కోర్టు ఫీజులు లేకుండా లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించే సౌకర్యం కూడా కల్పిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, పొలిటిక్స్ అధ్యాపకులు బంకురు తిరుపతిరావు, ఎం.రమేష్, లైబ్రరీ అధ్యాపకులు టి.గణేష్ కుమార్, ఎన్‌సీసీ కెప్టెన్ గుప్తా, తెలుగు అధ్యాపకులు శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ముగిసిన గౌరీపౌర్ణమి ఉత్సవాలు

### – పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు
### – గరుగుబిల్లి,రావుపల్లి, తదితర గ్రామాల్లో నిమజ్జనం కార్యక్రమం



**గరుగుబిల్లి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మూడు రోజులు పాటు నిర్వహించిన గౌరీపౌర్ణమి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈసందర్భంగా గురువారం ఉదయం ఆయా గ్రామాలలో నంది వాహనం పై ఉంచిన ఈశ్వరుడు, పార్వతి , గంగ, ప్రతిమలను నిర్వాహకులు మేళతాళాలతో ఊరేగింపుగా తరలించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామం సమీపంలోని చెరువుల్లో, పవిత్ర నాగావళి నదిలో నిమజ్జనం చేశారు. మండల పరిధిలోని గరుగుబిల్లి,రావుపల్లి, గొట్టివలస, రావివలస, ఉల్లిభద్ర, పిట్టలమెట్ట, సంతోషపురం, గొట్టివలస, కారివలస, శివ్వాం, నాగూరు,ఉద్దవోలు తదితర గ్రామాల్లో గౌరీపౌర్ణమి ఉత్సవాలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గరుగుబిల్లిలో పూజారి కిరణంపల్లి తిరుపతిరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగుతు న్నాయి. గొట్టివలస గ్రామంలో అజ్జరాపు గణపతిరావు, అజ్జరాపు కాశీ విశ్వేశ్వరరావు, తదితరుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహే శ్వరరావు (మహేష్), చింతాడ తవిటా చారి,చింతాడ రుద్ర కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్ మహేష్



**గరుగుబిల్లి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల స్థానంలో నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ కార్డులను గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), గ్రామ టిడిపి అధ్యక్షులు బోను సత్యనారాయణ మాస్టారు, మండల జనసేన కన్వీనర్ బోను శివ ప్రసాద్ లు పంపిణీ చేశారు.ఈ మేరకు గ్రామంలోని నిత్యవసర సరుకులు దుకాణంలో స్మార్ట్ కార్డులను పలువురికి అంద చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మహేశ్వరరావు (మహేష్) మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా ఉండాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.పౌరసర ఫరాల వ్యవస్థలో పారదర్శకంగా ఉండేందుకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేయడం జరిగిందని సర్పంచ్ మహేష్ తెలిపారు. రావుపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బోను సత్యనారాయణ మాస్టారు మాట్లా డుతూ రేషన్ కార్డుల వినియోగదా రులకు మెరుగైన సేవలు అందించ డమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజా సంక్షే మమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునా యుడు పనిచేయడం జరుగు తుందని పేర్కొన్నారు. మండల జనసేన పార్టీ కన్వీనర్ బోను శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పగడ్బందీగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆదిశగా రాష్ట్రంలో పాలన సాగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కును లబ్ధిదారులుకు పంపిణీ



**పార్వతీపురం, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులును గురువారం టిడిపి పార్టీ కార్యాల యంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పంపిణీ చేశారు. లబ్ధిదారులు వివరాలు... సీతానగరం గ్రామం చెందిన సత్తూరి విజయ్ కుమార్‌కు రూ.1,40,455 చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు. పార్వతీపురం మండలం దాలినాయిడువలస గ్రామానికి చెందిన పోలా రమేష్ బాబు కుటుంబ సభ్యులకు 1,88,037రూ,, చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర గారు అందజేశారు.పార్వతీపురం పట్టణం కొత్తవలస ఆరో వార్డుకి చెందిన స్వామినాయుడు కుటుంబ సభ్యులకు 1,30,176రూ,, చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించు కోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఎమ్మెల్యే విజయచంద్ర కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు

### – విక్రయదారులు భద్రతాచర్యలను పాటించాలి – జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, అక్టోబరు 09, మేజర్ న్యూస్ :** అనుమతి లేకుండా బాణాసంచాను విక్రయించినా, తయారు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. గ్రామ స్థాయిలో సైతం తనిఖీలు నిర్వహించాలని సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో జిల్లాలో నిర్వహిస్తున్న బాణా సంచా విక్రయాలు, తయారీపై పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లలో మొత్తం ముగ్గురు తయారీ దారులు ఉన్నారని, 15 మంది హెూల్‌సేల్ విక్రయదారులు ఉన్నారని డిఆర్‌ఓ శ్రీనివాసమూర్తి వివరించారు. ఆర్‌డిఓలు డి.కీర్తి, మోహనరావు, ఆశయ్య మాట్లాడుతూ తమ డివిజన్ల పరిధిలో బాణాసంచా విక్రయాలగురించి వివరించారు. కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, బాణాసంచాను ఏ స్థాయిలో విక్రయించినా అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు.

హెూల్‌సేల్ షాపులను పోలీస్, ఫైర్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేయాలన్నారు. గ్రామాల్లో జరిపే విక్రయాలను విఆర్‌ఓలు తనిఖీ చేయాలని ఆదేశించారు. విక్రయాల కోసం అనుమతి పొందినవారు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. అగ్నిప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, సిసి కెమేరాలను ఏర్పాటు చేయాలని, నీరు అందుబాటులో ఉంచాలని, ఫైర్ సిలండర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. తాత్కాలిక విక్రయాలకు అనుమతిచ్చే చోట షాపులమధ్య ఫైర్ ఇంజన్ వెళ్లేందుకు వీలుగా ఖాళీలు ఉంచాలని చెప్పారు. షెడ్లను టెంట్లకు బదులుగా రేకులతోనే నిర్మించాలని సూచించారు. విక్రయదారులతో సమావేశాలను ఏర్పాటు చేసి, వారికి నిబంధనలను వివరించాలని ఆర్‌డిఓలను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అగ్నిమాపక అధికారి రాంప్రసాద్, డిఎస్‌పి వీర్‌కుమార్, మున్సిపల్ కమిషనర్లు, తాహసీల్దార్లు పాల్గొన్నారు.

# శక్తి టీమ్ అవగాహనా కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తి యాప్ యొక్క ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సత్య సాయి జూనియర్ కాలేజ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఏఎస్ఐ ఝాన్సీ బాయి, మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్‌కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు. బాలబాలికల రక్షణ కోసం 1972, సైబర్ క్రైమ్ కొరకు 1930 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, మహిళా ఏఎస్ఐ జి ఝాన్సీ భాయ్, కానిస్టేబుల్స్, రాము, శోభారాణి, గిరిబాబు,కాలేజ్ ప్రిన్సిపాల్ డి.వెంకటరమణ, సింహాచలం, శ్రీనివాసరావు, బాలరాజ్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎంపీడీవో ఎన్.అర్జునరావు






**మక్కువ, అక్టోబర్ 9, (మేజర్ న్యూస్) :** విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ అర్జున రావు ఆదేశించారు. గురువారం మండలంలో కాశీపట్నం పంచాయితీలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల సిబ్బంది ఉద్దేశించి మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పాఠశాల విద్యభ్యాసం సాగిస్తున్న పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే తక్షణమే వైద్య సేవలు అందించాలని ప్రిన్సిపల్ జి నాగదుర్గ కు సూచించారు. ఇందులో భాగముగా పిల్లల హాజరుతో పాటు ఆరోగ్యం సమస్యలపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయం, టోయిలెట్స్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు స్కూల్ ప్రిన్సిపాల్ జి నాగదుర్గ, ఏ ఎన్ఎం ,బి సరస్వతి, మహిళాపోలీస్ భారతితో సచివాలయం సిబ్బంది పాల్గొనారు.

# కార్యదర కార్యదర్శులకు రెండవ రోజు శిక్షణ



**సీతానగరం, అక్టోబర్ 9 మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ ఎన్.నాగభూషణరావు మాట్లాడుతూ ఆయనపంచాయతీ కార్యదర్శులు విధులు హక్కులు చట్టాలు ఉంటే అంశాలు పైన వారికి వివరించారు తమ పరిధిలోన ఉండే ఆర్థిక వనరుల సేకరణ చట్టాలు అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సంకల్పం కార్యక్రమాన్ని ప్రతి వారం నిర్వహించాలన్నారు. స్థానిక అవసరాల కోసం పంచాయతీలో ఉండే ఆర్థిక వనరులను సేకరించి వాటిని గ్రామాల అభివృద్ధికి సర్పంచులతో కలిసి పనిచేసే అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త మృతి, భార్యకు తీవ్ర గాయాలు



**సీతానగరం, అక్టోబర్ 9 మేజర్ న్యూస్ :** మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా భార్యకు తీవ్ర గాయాలు తగిలాయి స్థానికులు అందించిన వివరాలు మేరకు అప్పయ్యపేట గ్రామానికి చెందిన అంబటి సుధాకర్(45) భార్య అయినా కళ్యాణితో సీతానగరం నుండి తన గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా సీతానగరం ఆర్ అండ్ బి ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పార్వతిపురం నుండి బొబ్బిలి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో సుధాకర్ మృతిచెందగా భార్య కళ్యాణికి తీవ్ర గాయాలు తగిలాయి స్థానిక సహకారంతో ప్రభుత్వ పార్వతీపురం ఏరియా హాస్పిటల్ కు తరలించగా మెరుగైన వైద్యం కొరకు విజయనగరికి రిఫర్ చేయడం జరిగింది. మృతి చెందిన వ్యక్తి సీతానగరం రేషన్ డీలర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈయనకు లాస్య తొమ్మిదో తరగతి చదువుతున్న అమ్మాయి అలాగే రోహిత్ 8వ తరగతి చదువుతున్న అబ్బాయి ఉన్నారు, ఈ సంఘటనతో గ్రామంలో ఒక్కసారిగా విషాద చారులు అల్లుకున్నాయి.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**వివరాలు తెలియజేసిన ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్**

**సంఘటన స్థలాన్ని పరిశీలిం చిన సర్పంచ్ బొంతాడ మహేష్**





**గరుగుబిల్లి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు చెరువులో స్నానానికి దిగి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ గురువారం అంద జేసిన వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని తెలగ వీధిలోని రామమందిరం ఆలయ పూజారిగా పనిచేస్తున్న సంఘం చంద్రశేఖర్ (53) స్నానానికి బోటువాని చెరువులో దిగుతున్న సందర్భంలో ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో మునిగిపోయాడన్నారు. ఆసమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడని పేర్కొన్నా రు.కొద్ది సమయం తరువాత చెరువులో చంద్రశేఖర్ మునిగిపోయినట్లు స్థానికులు గుర్తించడం జరిగిందన్నారు. ఈమేరకు స్థానికుల సహకారంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యమయ్యింద న్నారు.స్థానిక సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) సమక్షంలో శవపంచనామా నిర్వహిం చిన అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం పార్వతిపురం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ వెల్లడించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# కిషోరి వికాసం...బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది

**ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రౌతు లక్ష్మి వెల్లడి – జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు ఆటలు పోటీలు**





**గరుగుబిల్లి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** కిషోర్ వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని కొమరాడ ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మీ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోరీ వికాసం కార్యక్రమంలో భాగంగా గురువారం కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 8 మరియు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలతోపాటు ఆటల పోటీలను నిర్వహించారు.ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రైతు లక్ష్మీ మాట్లాడుతూ రక్తహీనత నివారణే ధ్యేయంగా కిషోర్ బాలికలకు అంగ న్వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహార మును అందజేయడం జరుగుతుంద న్నారు.11 నుంచి 18 సంవత్సరాలలోపు బాలికలకు విద్య,ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని సూపర్వైజర్ లక్ష్మీ పేర్కొన్నారు. అదేవిధంగా కిశోరీ వికాసం కార్యక్రమం లో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు పల్ల కృష్ణ వేణి, మహంతి పద్మావతి,మూడడ్ల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత జిల్లా చెయ్యడం యువతకే సాధ్యం




**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఏరియా హాస్పిటల్ పాలకొండ నందు టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెన్ 60 రోజుల కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లాలోని యువకులందరూ పొగాకు రహిత జిల్లాగా మార్చటం యువతకే సాధ్యమని మా వంతు కృషి చేస్తామని మీరు చుట్టుప్రక్క ఉండే వారికి పొగాకు యొక్క దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పిస్తారని యువతతో పాటు ప్రతిజ్ఞ పాలకొండ ఏరియా హాస్పటల్ సూపరిడెంట్ డాక్టర్ కె.చిరంజీవి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఎన్‌టిసిపి సోషల్ వర్కర్ భవాని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గురించి కొన్ని సలహాలు ఇస్తూ అవగాహన కలిగిచడం జరిగింది. ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ డా. రవి కుమార్, డా. భాగ్యశ్రీ అడ్మినిస్ట్రేషన్ మరియు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కోటదుర్గమ్మ హుండీ లెక్కింపు



**పాలకొండ,మేజర్ న్యూస్ :** శ్రీ కోట దుర్గ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు గురువారం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. 46 రోజులకు గాను 17,98,058రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఓ తెలిపారు.అలాగే సదరు హుండీ లో మిక్సడ్ బంగారం 20గ్రాముల తొమ్మిది వందల మిలి గ్రాములు, 2కేజీల యాభై గ్రాములు వెండి వచ్చాయని ఇఓ తెలిపారు. సదరు లెక్కింపు కార్యక్రమం జిల్లా దేవదాయ శాఖ అధికారి ఎస్. రాజరావు వారి పర్యవేక్షణ లో జరిగింది. ఈ కార్యక్రమం లో పాలకొండ డివిజన్ తన్నీఖీదారు రామారావు, బి. అప్పలనాయుడు, పర్యవేక్షణ లో ఆలయ ఇఓ, ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# పిఎం కిసాన్ నమోదుకు అవకాశం

## రాష్ట్ర కొప్పల కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు వెల్లడి



**గరుగుబిల్లి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** ఇంతవరకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద పెట్టుబడి సహాయం నిమిత్తం పథకం మంజూ రు కాని రైతులు కొత్తగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకా శం కల్పించడం జరిగిందని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు వెల్లడించారు. అదే విధముగా మొబైల్ నెంబర్ ఎడిట్ చేసుకునేందుకు అవకాశం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈకెవైసి చేయని రైతులు విధిగా ఈకెవైసి చేయించుకోవలసి ఉందని మధుసూదనరావు తెలిపారు. ఈకేవైసీ చేయించుకోని యెడల రైతులకు పెట్టుబడి సహాయము కింద అందజేస్తున్న డబ్బులు అందవని పేర్కొన్నారు.ఈమేరకు రైతులు విధిగా ఈకెవైసి చేయించుకోవలసి ఉందని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షే మము మరియు అభివృద్ధి కార్పొరే షన్ డైరెక్టర్ మధుసూదనరావు వెల్ల డించారు.

## రైల్వే బోర్డ్ మెంబర్‌గా వెంకటేశ్వరరావు నియామకం



**విజయనగరం, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** ఎచ్చెర్ల నియోజకవర్గం జి .సిగడాం మండలం సంత వురిటి గ్రామానికి చెందిన బి.వెంకటేశ్వరరావుకు ఈస్ట్ కోస్ట్ రైల్వే జోనల్ రైల్వే వినియోగదారుల సలహా సంఘం కమిటీ సభ్యుడిగా నియమించబడ్డారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చేతుల మీదుగా వెంకటేశ్వరరావు నియామక పత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# 10, 11 తేదీలలో ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్-కమ్-సేల్



**విజయనగరం, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** అక్టోబర్ 10, 11 తేదీలలో విజయనగరంలోని మహారాజా గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ ప్రాంగణంలో ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్-కమ్-సేల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్ పథకంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న తగ్గిన పన్ను రేట్ల విధానం ద్వారా వినియోగదారులకు లాభం చేకూరుతుందని, ప్రదర్శనలో టెలివిజన్లు, ఎయిర్ కండిషనర్లు, డిష్‌వాషర్లు, స్మార్ట్ హోమ్ పరికరాలు, ఆరోగ్య పరికరాలు వంటి వస్తువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో వివిధ ఎలక్ట్రానిక్స్ డీలర్లు తమ తాజా ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, గృహోపకరణాలు, స్మార్ట్ హోమ్ సొల్యూషన్స్, ఆరోగ్య పరికరాలు మొదలైన వాటిని ప్రదర్శన మరియు అమ్మకానికి ప్రదర్శిస్తారని వివరించారు. ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన తగ్గిన పన్ను రేట్ల విధానం కారణంగా వినియోగదారులకు తక్కువ ధరకే ఈ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయాని, . ఈ ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలు సాంకేతిక పరిజ్ఞానాన్ని దగ్గరగా తెలుసుకోవడంతో పాటు డిజిటల్ ఎంపవర్‌మెంట్ దిశగా ముందడుగు వేయడానికి అవకాశం కలుగుతుందాన్నారు. ఈ కార్యక్రమం కమర్షియల్ టాక్సెస్, ఇండస్ట్రీస్ & కామర్స్, ఐటీ&ఎలక్ట్రానిక్స్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# 8.50 కోట్ల అభివృద్ధి పనులకు నేడు సంఖు స్థాపన చేయనున్న ఎమ్మెల్యే జయ క్రిష్ణ



**సీతంపేట అక్టోబర్ 9మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ గారి కృషి ఫలితంగా కూటమి ప్రభుత్వం మంజూచేసి న 8.50 కోట్ల రూపాయల పనులకు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. సీతంపేట ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ నందు మౌలిక వసతులు కల్పన నిమిత్తం రూ.167.50 లక్షల రూపాయలతో నిర్మించబోయే పనిని, సీతంపేట గ్రామ పంచాయితీ పరిధిలో గల తురాయిపువలస గ్రామం వద్ద గల హెచ్. ఎన్. టి. సి. ఫారం దగ్గర రూ.100.00 లక్షలతో నిర్మించబోయే గిరిజన బహుళార్ధ సాధక మార్కెట్ సెంటర్, రూ.120.00 లక్షలతో దబర మీదుగా గుడ్డిమీదగూడ నుండి కుమ్మరగండి వరకు నిర్మించిన సి. సి. రోడ్డు కుమ్మరిగండి గ్రామంలో ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. భామిని మండలం భామని గ్రామ పరిధిలో గల ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణం లో రూ.360.00 లక్షలతో సిబ్బందికి అధనపు గృహ సముదాయం నిర్మాణం యొక్క పనిని, భామిని మండలం భామిని గ్రామ పరిధిలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి టెంపుల్ వ్యూ పాయింట్ నకు మూడు రీచ్లు గా మొత్తం రూ.120.00 లక్షలతో నిర్మించబోయు సి.సి.రహదారిని ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయకృష్ణ పాల్గొన నున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

# సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్‌పై పోస్టర్ల ఆవిష్కరణ

## - ఎంపీడీవో జి పైడితల్లి, కార్యదర్శి రవికుమార్ - జిఎస్‌టితో కలిగే లబ్ధిని ప్రజలకు వివరించిన అధికారులు



**గరుగుబిల్లి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు సేవల పన్ను (జి ఎస్ టి) తగ్గింపుపై గ్రామ పంచాయతీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతోందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని సీమనవానివలస గ్రామంలో సూపర్ జీఎస్‌టి...సూపర్ సేవింగ్స్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అదేవిధంగా జిఎస్‌టి తగ్గింపుపై ఉల్లిభద్రలో ప్రతీ కుటుంబానికి కలిగే లబ్ధిపై ప్రజలకు వివరించారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి మాట్లాడుతూ వచ్చే నెల 19వ తేదీ వరకు మండలంలో సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత స్థాయిలో అవగాహన సద స్సులు నిర్వహించడం జరుగు తుందని వెల్లడించారు. అవగాహన సదస్సులను పగడ్బందీగా నిర్వ హించేందుకు ప్రత్యేకంగా నియమిం చిన మండల స్థాయి అధికారులు కార్య క్రమం విజయవంతంకు తగు చర్య లు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. జీఎస్‌టి 2.0 కింద ప్రజల కు కలిగే ప్రయోజనాల అవగాహన కార్యక్ర మాల నిర్వహణపై ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకు లపై జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఏమేర లబ్ధి చేకూరనుందో ప్రతీ కుటుంబానికి తెలియజేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా ఇంటింటికీ సంక్షేమ ఫలాలు పేరుతో నిత్యావసర సరుకులు, మందులు, విద్య, స్టేషనరి, వస్త్రాలు, క్రీడా సామాగ్రి, రవాణా కొనుగోళ్ల ద్వారా కలిగే లబ్ధిని గ్రామస్థాయిలో ఎస్.హెచ్.జి మహిళలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితర అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు.16న రవాణా, లాజిస్టిక్స్ రంగంలో కలిగే లబ్ధిని రవాణా కంపెనీల ద్వారా చిన్న వాహనాలతో ర్యాలీలు, వీధుల్లో సభలు ఏర్పాటుచేయాలని సూచించారు.19వ తేదీన మండల స్థాయిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీ డీవో పైడితల్లి వివరించారు.ఈకార్య క్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయల పోలమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్, రాయల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన పోలీసు కుటుంబానికి 'చేయూత' అందజేత



**విజయనగరం, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో తెర్లాం పోలీసు స్టేషనులో కానిస్టేబులుగా పని చేసి, ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన బి.నాగభూషణరావు కుటుంబానికి 'చేయూత'ను అందించేందుకు జిల్లా పోలీసుశాఖలో పని చేసే పోలీసు అధికారులు, సిబ్బంది అందించిన రూ.1,48,600ల చెక్కు అతని సతీమణి ఆర్.ధనలక్ష్మికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలను ఆర్ధికంగా ఆదుకొనేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత నగదును ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత"గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ పి.శ్రీనివాసరావు, ఆఫీసు సూపరింటెండెంట్ టి.రామకృష్ణ, పోలీసు సంక్షేమ సంఘం అడహాక్ కమిటీ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గరివిడి ఫేకర్ పరిశ్రమ కార్మికులకు పరిహారం అందజేత



**గరివిడి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** గరివిడి ఫేకర్ అల్లాయిస్ పరిశ్రమ కార్మికులు వీఆర్‌ఎస్ కింద జరిగిన ఒప్పందం మేరకు పరిహారంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు గురువారం చెక్కులు పంపిణీ చేశారు. పరిశ్రమను శాశ్వతంగా మూసి వేయాలని యాజమాన్యం నిర్ణయం తీసుకున్న క్రమంలో కార్మికులు తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కళా వెంకటరావును ఆశ్రయించారు. ఆయన చొరవతో ఇరు వర్గాల మధ్య చర్చలు ఏర్పాటు చేశారు. వీఆర్‌ఎస్ ద్వారా కార్మికులకు ఆర్థిక ప్యాకెజీ ఇవ్వడానికి అంగీకరించిన యాజమాన్యం ఆ మొత్తాన్ని చెల్లించడంతో కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.

# అంతరిక్ష పర్యాటకంపై పరిశోధనలు

**బొబ్బిలి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** అంతరిక్షంలో పర్యాటకం అభివృద్ధి చెందే దిశగా పరిశోధనలు జరుగుతున్నాయని, మరో 10-15 ఏళ్లలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని శ్రీహరికోట సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్, కంట్రోలర్ జి.రమేష్‌బాబు చెప్పారు. అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా షార్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా బొబ్బిలి రాజా కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ.. అంతరిక్షంలో భారత్ సత్తా చాటేందుకు అనేక శాటిలైట్స్‌ను తయారు చేశామన్నారు. అగ్ర దేశాలు మన వద్ద క్షిపణులు కొనుగోలు చేసే స్థాయికి చేరుకున్నామన్నారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ చొరవతో అన్ని రకాలుగా ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. కొత్త శాస్త్రవేత్తలు తయారయ్యేందుకు, సైన్స్ ప్రాధాన్యతను చాటేందుకు అన్నిచోట్లా అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ పనితీరును తెలుసుకునే విధంగా స్వల్పకాలిక కోర్సులు అమలుచేసే ఆలోచన ఉందన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

**: ముగ్గురు నాయకులు టిడిపిలో చేరిక**

**: మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి**

**: మాజీ వైస్ చైర్మన్ నరసింహమూర్తి**

**: వైసిపి నాయకులు జిఎన్ఆర్**

**నర్సీపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నర్సీపట్నం నియోజకవర్గంలో పర్యటన చేస్తున్న పరిస్థితుల్లో వైసీపీ పార్టీకి పెద్ద షాక్ తగిలింది చోడవరం ఎమ్మెల్యే రాజు , జనరల్ సెక్రటరీ కాశీ నాయుడు , టిడిపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీలోకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. భారీగా చేరికలు చేరడంతో టిడిపికి బలం చేకూరింది . వైసీపీ పార్టీ అధినేత జగన్ మోహన రెడ్డి మాకవరపాలెంలో అడుగు పెట్టక ముందే వైసిపి కి భారీ షాక్ తగిలింది. నర్సీపట్నం ప్రాంతానికి చెందిన ముగ్గురు కీలక నాయకులు తమ అనుచరులతో కలిసి తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా





చింతకాయల విజయ్ మాట్లాడుతూ కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఏకైక పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మున్సిపాలిటీ 4వ వార్డ్ కౌన్సిలర్ గోలుసు నరసింహ మూర్తి (కాపు సామాజికవర్గం): నర్సీపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఉన్న వీరు, 45 ఏళ్లకు పైగా రాజకీయ వారసత్వం కలిగిన కుటుంబం నుండి వచ్చారు. దశాబ్దాలుగా టిడిపి నాయకత్వానికి ప్రతిపక్షంగా నిలిచిన వీరు, మాజీ ఎమ్మెల్యే గణేష్ గారి ప్రధాన అనుచరుడిగా, స్థానిక కాపు వర్గంపై గట్టి పట్టున్న నేతగా గుర్తింపు పొందిన నాయకుడు. మున్సిపాలిటీ 17వ వార్డు జి. ఆదిలక్ష్మి (మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్): స్థానికంగా ఈమె ఎస్సీ వర్గంలో బలమైన పునాది ఉన్న నాయకురాలు. జి.ఎన్.ఆర్. ప్రజలలో చైతన్యం నింపే మాస్ లీడర్‌గా, స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి ముందుండి నడిపించే నాయకుడు లివీరి చేరికలతో నర్సీపట్నం వైసిపి పార్టీ కు తీవ్ర నష్టం చేకూరింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం



**అచ్చుతాపురం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి సచివాలయం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో ఉన్న చోడపల్లి గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఏ విధంగా నిత్యవసరకుల మీద ముఖ్యమైన మెడిసిన్స్ సంబంధించిన అన్ని టెస్టులు కళ్ళజోళ్ళు మరియు ఇన్సూరెన్స్ పై జిఎస్టి తగ్గించడం దానివల్ల మధ్యతరగతి కుటుంబాలకు ఎటువంటి భారం తగ్గించేందుకే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఎన్ చంద్రశేఖర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందర సిబ్బంది సి హెచ్ ఓ జి బావని ఏఎన్ఎం కరుణ ఆశా కార్యకర్త ఎన్ సూర్యలక్ష్మి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్వాసితుల సమస్యలపై వైయస్ జగన్ కు మొర

**మునగపాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం లో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల సందర్శించడానికి అనకాపల్లి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అనకాపల్లి నుండి అచ్యుతాపురం పోవు రోడ్డు విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం బలవంతంగా టిడిఆర్లు ఇచ్చి భూములు తీసుకోవాలని చూస్తున్నటువంటి పరిస్థితి నుండి కేవలం నగదు మాత్రమే ఇవ్వడం ద్వారా మా భూములు తీసుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని తద్వారా సుమారు 26 ఎకరాలు భూమి కోల్పోతున్న 1200 మంది నిర్వాసితులకు న్యాయం చేయాలని ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అనకాపల్లి బైపాస్ లో వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భూ నిర్వాసితులు పాల్గొన్నారు.



## గరిసింగిలో పశువైద్య శిబిరం



**దేవరాపల్లి, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలోని గరిసింగి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ , డి ఎల్ డి ఏ విశాఖపట్నం సౌజన్యంతో గురువారం పశువులకు ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని టిడిపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి శరకాన సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారుగా 30 పశువులకు గర్భ కోశ చికిత్స 20 పశువులకు చుడి పరీక్ష 35 పశువులకు ఇతర వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గొంతిన నరసింహనాయుడు, యూత్ అధ్యక్షులు అల్లం విశ్వనాధం, దేవరాపల్లి పశు వైద్యాధికారిణి జి. గాయత్రి దేవి, వి. ఏ సురేష్, ఏ హెచ్ ఏలు శ్రీను, దేముడు నాయుడు, దివ్య, అప్పారావు, గోపాలమిత్ర ఎర్రిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాలకు విశేష స్పందన



**దేవరాపల్లి, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి గ్రామంలో గురువారం జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్, బిజెపి మండల అధ్యక్షురాలు అవుగడ్డ సత్యవేణి (నాయుడమ్మ) ఆధ్వర్యంలో జనరల్ ఫిజీషియన్, గైనిక్, కార్డియో (ఈసీజీ), షుగర్ బీపీ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు ఉచితంగా అందజేశారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించారు. 50 శాతంపై కళ్లద్దాలు అందించారు. షుగర్, బిపి వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. మెడికవర్ హాస్పిటల్ నిర్వహణలో ఈ వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్బడోస్ పార్లమెంట్‌లో స్పీకర్ అయ్యన్నపాత్రుడి కు అరుదైన గౌరవం

**నర్సీపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు బార్బడోస్‌లో పర్యటించారు. ఈ నెల 9వ తేదీ గురువారం ఆయన బార్బడోస్ పార్లమెంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా, ప్రత్యేక ఆహ్వానం మేరకు బార్బడోస్ పార్లమెంట్ దిగువ సభ అయిన 'హౌస్ ఆఫ్ అసెంబ్లీ' స్పీకర్ స్థానంలో అయ్యన్నపాత్రుడు ఆసీనులయ్యారు. ఈ స్పీకర్ కుర్చీకి భారతదేశంతో ఒక ప్రత్యేక అనుబంధం ఉంది. 1966లో బార్బడోస్ స్వాతంత్ర్యం పొందినప్పుడు, అప్పటి భారత ప్రభుత్వం బహుమతిగా, అందంగా చెక్కిన ఈ స్పీకర్ కుర్చీని బార్బడోస్‌కు అందించింది.



## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన అట్టర్ ప్లాప్

**- మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్**

**మునగపాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాకవరం పాలెం పర్యటన అట్టర్ ప్లాప్ అయిందని, బలవంతంగా జన సేకరణ చేసిన జనం పెద్దగా స్పందించలేదని మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ అవహేళన చేశారు. మునగపాక మండల పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన హయాంలో నిర్మించడానికి ప్రయత్నాలు చేసి విఫలం అయిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మొండి గోడలను చూడడానికి వెళ్లడం హాస్యాస్పదంగా ఉందని అయినా ఎద్దేవ చేశారు. కరోనా కాలంలో కేవలం ఒక మాస్క్ అడిగిన పాపానికి ఒక దళిత డాక్టర్ గాజువాక రోడ్లపై పోలీసుల బూటు కాలుతో తన్నించిన జగన్మోహన్ రెడ్డి ఒక రాజ్యాంగం మీద విశ్వాసం లేకుండా ప్రవర్తించిన రాష్ట్రంలోనే ఆలోచన లేని సీఎం ఎవరైనా ఉన్నారంటే అది ఖచ్చితంగా జగన్ మోహన్ రెడ్డి అని ఎవరైనా చెప్పగలదు విశాఖపట్నం ను తాకట్టుపెట్టి రాష్ట్రానికి అప్పులు చేపించి పది సంవత్సరాలు మన రాష్ట్రం కుంటిబడేలా చేసిన జగన్మోహన్ రెడ్డికి మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పిన ఇంకా సిగ్గు లేకుండా అసెంబ్లీలో ఏం మాట్లాడాలో తెలియ క నువ్వు ఏం ముఖం పెట్టుకుని ప్రజల్లోకి వస్తున్నావో అర్థం కాలేదని మునగపాక మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ ఎద్దేవా చేశారు



# ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1

**విశాఖపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ రెండు దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. అచంచలమైన అంకితభావంతో అలరిస్తూ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు ఎదుగుదల కొనసాగుతూనే ఉంది. జీ తెలుగు ఉన్నతికి కృషి చేస్తున్న ప్రతిభావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలకు ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డులను ప్రదానం చేస్తూ అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ప్రోత్సహిస్తుంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం 'వసుధైవ కుటుంబం' నేపథ్యంతో మరింత వైభవంగా జరుగనుంది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1, రెడ్ కార్పెట్ పై బుల్లితెర తారలు, వెండితెర ప్రముఖుల సందడి అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు, ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మొదటి భాగం అక్టోబర్ 11, శనివారం సాయంత్రం 5 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! జీ తెలుగు ఇరవై సంవత్సరాల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఈ ఏడాది జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 వేడుక ఆసక్తికరంగా సాగనుంది. అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రసారం కానున్న రెడ్ కార్పెట్ కార్యక్రమంలో అందంగా ముస్తాబైన టాలీవుడ్ తారలు, ప్రముఖులు, బుల్లితెర నటీనటులు, ప్రత్యేక అతిథులు సందడి చేయనున్నారు. అంగరంగ వైభవంగా జరగనున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ కార్యక్రమం మొదటి భాగానికి ఎనర్జిటిక్ యాంకర్స్ ప్రదీప్ మాచిరాజు- శ్రీముఖి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. ప్రదీప్ కామెడీ పంచ్లు, శ్రీముఖి ఆకట్టుకునే మాటల కలబోతతో ఈ కార్యక్రమం ఆహ్లాదభరితంగా సాగనుంది. జీ తెలుగు నటీనటులు తమ సీరియల్ కుటుంబాలతో కలిసి వేదికపైకి రావడంతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ప్రదీప్, శ్రీముఖి వారిని పరిచయం చేస్తూ వారు నటిస్తున్న సీరియల్స్ కథల నేపథ్యాన్ని వివరిస్తూ ప్రేక్షకులను అలరిస్తారు. అద్భుతమైన ప్రదర్శనలు, అలరించే కామెడీ పంచులతో సాగే ఈ కార్యక్రమంలో హీరో శ్రీకాంత్ కళ్లకు గంతలు కట్టుకుని తన సౌందర్యలహరిని వెతుకుతాడు. అందరు అమ్మాయిల మధ్య ఉన్న తన భార్య ఊహని కనిపెట్టి అందరినీ ఆశ్చర్యపరుస్తాడు. జీ తెలుగు సీరియల్ హీరోయిన్లు వారికి పలు బహుమతులు అందిస్తారు.




# డోలిమోత రహిత గ్రామాలే లక్ష్యంగా రహదారి నిర్మాణ పనులు

**- 7 కోట్ల 78 లక్షలు నిధులు మంజూరు**

**- రహదారి నిర్మాణానికి శంకుస్థాపన**

**- టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి ఈశ్వరి**

**చింతపల్లి, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** గిరి గ్రామాలను డోలి మోతల రహిత గ్రామాలు గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభు త్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. మండలంలోని కుడుముసారి పంచాయతీ తూరుబొంగుల గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్ర రావు ఆధ్వర్యంలో సుమారు 7 కిలోమీటర్ల రహదారి నిర్మాణా నికి స్థానిక సర్పంచ్ పార్వతి తో కలసి ఆమె గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ గిరిజన గ్రామాలను డోలీ మోతల రహిత గ్రామాలు గా తీర్చి దిద్దేందుకు కూటమి ప్రభు త్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందు లో భాగంగా ముందుగా కుడుము సారి పంచాయతీ తూరు బొంగుల గ్రామం వద్ద సుమారు ఏడు గ్రామాలకు ఉపయోగ కరం గా ఉండేవిధంగా ఏడు కిలోమీటర్ల రహదారి నిర్మాణా నికి గాను 7 కోట్ల 78 లక్షల రూపాయల నిధులను కూట మి



ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు రహదారి నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం జరిగిం దన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు, ఇటువంటి ప్రజోప యోగ అభివృద్ధి కార్య క్రమా లు కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు. ఇటువంటి అభి వృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను గిరిజన ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపికి చెందిన లోతుగెడ్డ, తమ్మం గుల ఎంపీటీసీలు బాబురావు, అప్పారావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ పనులను పరిశీలించిన టిడిపి నాయకులు




**పాయకరావుపేట, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు పరిశీలించారు.రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత కృషితో త్వరలో నిరుపేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాయకరావుపేట పిఎసిఎస్ చైర్మన్ దేవవరపు రాజబాబు,పెదిరెడ్డి శ్రీను,జూరెడ్డి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,ముంజులూరి దుర్గాప్రసాద్,ఆది రాజన్, వేములపూడి అప్పారావు,చిరుకూరి పేర్రాజు, ఇంచార్జ్ ఈవో డేవిడ్,ఇంజనీరింగ్ విభాగం అధికారి స్వాతి పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు

**నర్సీపట్నం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లో శుక్రవారం 10. 10. 2025 తుని రోడ్ లోగల శ్రీ వాసవి కళ్యాణ మండపం లో వివిధ గృహ ఉపకారణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై తగ్గిన జిఎస్టి పన్ను పై వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారని ప్రముఖ ఆడిటర్ జేవిఏఎన్ జోగారావు తెలిపారు. నర్సీపట్నం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వ్యాపారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పలు ఎలక్ట్రానిక్ వస్తువులు, సిమెంట్, మందులు మరియు ఇతరత్రా వస్తువులు పై పన్ను తగ్గించడం వల్ల వాటి ధరలు కూడా తగ్గాయి . వినియోగదారులు ఎలా ఉపయోగించుకోవాలి అనే విషయం తెలియజేయడానికి సదస్సు ఏర్పాటు చేశారు . ఈ అవగాహన సదస్సు లో జాయింట్ కమిషనర్ టి శేషాద్రి , అచ్యుతాపురం సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ సింధు ప్రియా , డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ పీవీ శైలజ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్, ఎస్ మంజుల, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ పి శ్వేత ప్రభుత్వం తరపున ఈ అవగాహన సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారు. వినియోగదారులందరూ ఈ సదస్సు హాజరయ్యి జయప్రదం చేయవలసిందిగా అధికారులు కోరారు.

# చీమలపల్లి గ్రామంలో రీ సర్వేపై గ్రామసభ

**అచ్యుతాపురం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** గురువారం మండలంలో చీమలపల్లి గ్రామంలో రీ సర్వే కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ జి సత్యనారాయణ డిప్యూటీ తాసిల్దారు శ్యాము ఎమ్మెస్ ఎంపిటిసి నాగేశ్వరరావు జనపాల నూకరాజు రవి మరియు కూటమి నాయకులు మరియు గ్రామ పెద్దలు అలాగే రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆహార కమిషన్ సభ్యులు పలు రేషన్ డిపోలను మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు

**యలమంచిలి, అక్టోబర్ 09, మేజర్‌న్యూస్:** జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలులో భాగంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి కాంతారావు అనకాపల్లి జిల్లాలో ఎలమంచిలి ప్రాంతంలో పలు రేషన్ డిపోలను మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ముందుగా ఎలమంచిలి యాతపేట లో డిపో నెంబర్ 0341003 సందర్శించి డిపోలోని స్టాక్ వివరాలు పరిశీలించి రైస్ మొత్తంగా కింద వేసి సప్లై చేస్తున్న కారణంగా ప్లాస్టిక్ కవర్లు ఉన్నందున కారణంగా డిపో కి మేమో ఇవ్వాల్సిందిగా అధికారులు ఆదేశించారు. డిపో నెంబర్ 0341007 లబ్ధిదారులకి సరైన సమయంలో యాక్షన్ సరుకులు అందే విధంగా చూడాలని సూచించారు. డిపో నెంబర్ 0341005 ను సందర్శించి లబ్ధిదారులకు రైస్ ఇచ్చే సమయంలో రైస్ మొత్తం కింద వేసి ఇవ్వడం మూలాన బియ్యం కలుషితం అవుతుందని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం సందర్శించి ఫుడ్ సేఫ్టీ అధికారులు సమక్షంలో ఆహార నాణ్యతను పరీక్షించి పిల్లలకు అందించే పోషకాహార విషయంలో పూర్తిస్థాయి నిబద్ధత చూపించాలని అంగన్వాడి వర్కర్స్ కి ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల ) సందర్శించి స్కూల్లో ఉన్నటువంటి మధ్యన భోజన పథకం అమలు తీరుతేన్నులు పరిశీలించి పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారులు డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారులు లీగల్ మెట్రాలజీ అధికారులు వెల్ఫేర్ హాస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోగులతో ఏరియా ఆస్పత్రి కిటకిట

**అరకులోయ, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** అరకులోయ వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రి రోగులతో కిటకిట లాడుతోంది. వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులు,గిరిజనేతరులు అధిక సంఖ్యలో ఆసుపత్రికి తరలివస్తున్నారు. వైరల్ జ్వరాలు,దగ్గు,కడుపునొప్పి, నరాల బలహీనతతో ఇబ్బందులు పడుతున్న రోగులు ఆసుపత్రిలో బారులు తీరుతున్నారు.నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి, అరకులోయ,డుంబ్రిగుడ మండలాలకు పెద్దదిక్కుగా ఉన్న ఏకైక ఏరియా ఆసుపత్రిని ఆశ్రయించే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. కొంతమంది రోగులు ప్రాథమిక చికిత్స అనంతరం స్వగ్రామాలకు వెళుతుండగా, మరికొందరు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణంలో పెను మార్పులు సంభవించాయి.దీంతో ఈ ప్రాంత వాసులు అధిక సంఖ్యలో వైరల్ జ్వరాల బారిన పడి బాధపడుతున్నారు.వర్షాల కారణంగా భిన్న వాతావరణం ఏర్పడిన దృష్ట్యా గిరిజన, గిరిజనేతరులంతా జలుబు, దగ్గు వంటి వాటికి గురవుతున్నారు.



## ఫార్మా సిటీలో నేషనల్ అప్రెంటీస్ విషయంపై వర్క్ షాప్



పరవాడ , అక్టోబర్ 9 , మేజర్‌న్యూస్: జాతీయ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్ ఏ పి ఎస్) అనే శిక్షణ మరియు పరిశ్రమ ఆధారిత మద్దతు పథకం గురించి ఫార్మా పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులకు ఒకరోజు వర్క్ షాప్ కార్యక్రమాన్ని గురువారం ఫార్మాసిటీ లో గల ఎంఎస్ఎమ్ఈ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో పాల్గొన్న పరిశ్రమ ప్రతినిధులు, సంస్థల మేనేజర్లు, హెచ్ఆర్ టీమ్స్ మరియు ఎల్ ఎస్ ఎస్ డి సి ప్రతినిధులు అప్రెంటిస్షిప్ అమలుపై వివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, అప్రెంటిస్షిప్ ద్వారా యువత నైపుణ్యాలను పెంపొందించడం, పరిశ్రమ అవసరాలకు తగిన శిక్షణ ఇవ్వడం మరియు ఎన్ఏపిఎస్ పథకం ద్వారా ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందడం వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. భవిష్యత్తులో ప్రతి పరిశ్రమలో లైఫ్ సైన్సెస్, ఫార్మా మరియు ఇతర తయారీ రంగాలలో నైపుణ్య ఆధారిత మానవ వనరుల అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జేఎన్పిసిఎంఏ కార్యదర్శి జె. సుబ్బారావు మరియు అచ్యుతాపురం ఇండస్ట్రీ వైస్ ప్రెసిడెంట్ ఎమ్. ప్రసాద్ మరియు ఎల్ ఎస్ ఎస్ డి సి తరుపున సౌత్ ఇండియా హెడ్ పి అమరేంద్ర బాబు, డిప్యూటీ డైరెక్టర్ రాజన్ కౌల్ , ఎన్.ఎస్.డి.సి నుండి స్టేట్ కో ఆర్డినేటర్ కె. ప్రేమ్ కుమార్, డాక్టర్. రెడ్డీస్ లాబొరేటరీస్ నుండి హెచ్.ఆర్ మేనేజర్ లక్ష్మీ దుర్గ, మరియు కో-స్పాన్సర్ డిజిస్టిల్ నుండి శశాంక్ గుప్తా , స్థానిక ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి జోలికి పోవద్దు : ఖైదీలుగా మారవద్దు




అరకులోయ, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్: జీవితాలను నాశనం చేసే గంజాయి జోలికి పోయి ఖైదీలుగా మారవద్దని అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి అన్నారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు గంజాయిపై గురువారం అవగాహన కల్పించారు.కళాశాల భవనంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన అవగాహన సదస్సులో సిఐ హిమగిరి మాట్లాడుతూ విద్యార్థులు తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికివెళ్లకుండా లక్ష్య సాధన వైపు దృష్టిసారించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం లక్ష్యసాధనకు అనుగుణంగా నడుచుకోవాలని హిమగిరి సూచించారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కదలికలపై ఈగల్ టీం నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎల్.ఎం.ఎస్. గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇండక్షన్ ప్రోగ్రాం ద్వారా వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులు చెప్పే విషయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.నాగబాబు మాట్లాడుతూ విద్యార్థి అంటే ఎవరు?సమాజంలో విద్యార్థి పాత్ర ఏమిటి అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. అనంతరం స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరికు కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వై. విజయలక్ష్మి,మొష్యా,అనిత కుమారి,గ్రామ సచివాలయ మహిళా పోలీసు జయంతి, అధ్యాపకులు,విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జీవో తక్షణమే రద్దు చేయాలి

**- గ్రామ సభలో తీర్మానం ఇచ్చిన గిరిజన సంఘం**



డుంబ్రిగుడ, అక్టోబర్ 09, మేజర్‌న్యూస్: మండలంలోని కితలంగి పంచాయితీలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ప్రధానంగా హైడ్రో పవర్ ప్రాజెక్టు జీవో2.13.51. తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్, కార్యదర్శికి తీర్మానం ఇవ్వడం జరిగిందని గిరిజన సంఘం నాయకులు మహేష్, సీతారం, మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతిలిస్తే సహించేది లేదన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు గిరిజన ప్రాంతంలో చేపడితే ఆ పరిసరాల ప్రాంతంలో ఉన్న కొండలు, చెట్లు వేలాది ఎకరాల భూములు, వన్యప్రాణులు అంతా బూడిదైతాయని చెప్పారు. స్వచ్ఛమైన వాతావరణాన్ని కలుషిత వాతావరణం గా మార్చి అనేక రోగాల బారిన పడి అనేకమంది గిరిజనులు మృతి చెందుతారని చెప్పారు. ఈ విషయంపై అధికారులు స్పందించి హైడ్రోపవర్ ప్రాజెక్టు జీవో తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గ్రామస్తులతో కలిసి తీర్మానం చేసి గ్రామసభలో ఇవ్వడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారికి



**-బి నాగేశ్వరరావుకి అనంతగిరి ఫ్యాప్టో నాయకులు మెమొరాండం సమర్పణ**

అనంతగిరి, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్: అనంతగిరి మండలం శివలింగాపురం బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో పిలుపుమేరకు తేదీ 10-10-25 నుండి పోరుబాటలో భాగంగా పాఠశాలలో బోధనేతర పనులను బహిష్కరించాలని ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఫ్యాప్టో రాష్ట్రకమిటీ నిర్ణయం మేరకు మండల విద్యాశాఖ అధికారి అనంతగిరి వారికి మెమొరాండం సమర్పించడం జరిగింది. ఫ్యాప్టోపిలుపు మేరకు ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా అమలు చేయాలని అలాగే ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పనులు మాత్రమే చేపడతారని మిగతా ఏ ఇతర పనులు సంబంధించిన గూగుల్ షీట్స్, విద్యా శక్తి,జీవిస్టీ 2.0 వంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలు చేపట్టబోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుంబరి సన్యాసిరావు, సుబ్బారి గురుదొర, పుడిగి దేముడు, వంజవంజల ఈశ్వరరావు, శెట్టి రాంబాబు, ఎల్పీ మంజునాథ్, కేతగాని త్రినాథరావు, రొబ్బ రామకృష్ణ, నరాజి మల్లేశ్వరరావు, కమిడి ప్రసాద్, తడబారికి బాలకృష్ణ, గారా నారాయణరావు, బి విజయ్, శెట్టి లక్ష్మణ్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి ముద్దాయి లు రిమాండ్ కు తరలింపు

పెదబయలు, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో గల సీత గుంట పంచాయతీ ఆంధ్ర ఒరిస్సా హద్దు ప్రధాన రహదారి లో ముగ్గురు వ్యక్తులు నడుచుకుంటూ అక్రమంగా గంజాయి రవాణా చేస్తు పోలీసులకు చిక్కిన ముగ్గురి ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్ఐ కొల్లి రమణ తెలిపారు ఆయన గురువారం లేఖరులతో మాట్లాడుతూ ముందస్తు సమాచారంతో తమ సిబ్బంది వాహనములు తనిఖీ చేస్తుండగా చింత గురువు, రాయమామిడి జంక్షన్, గోమాంగి, లప్పిపేట, కొత్తపుట్, పెదబయలు, మీదుగా పాదువా, కోరపుట్ జిల్లా ఒడిశా వైపుగా రెండు బ్యాగ్ లో లిక్విడ్ గంజాయి ( హేసిస్ ఆయిల్) తో నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు పట్టు కున్నమన్నారు, వాళ్ళ వద్ద నుండి 28.710 కేజీలు లిక్విడ్ గంజాయి, రెండు ఆండ్రాయిడ్ ఫోన్స్ సీజ్ చేయడం జరిగింది.. పట్టు బడిన లిక్విడ్ గంజాయి యెక్క విలువ సుమారుగా 14, 35, 500 రూపాయలు విలువ ఉంటుందని ఎస్ఐ తెలిపారు పట్టుబడిన ముద్దాయిల కు ఎండి పి ఎస్ కేసు నమోదు చేస్తామని తెలిపారు పట్టుబడిన గంజాయి ముద్దాయిలకు ఉదయం ప్రథమ శ్రేణి జుడీసీఎల్ మెజిస్ట్రేట్ కోర్టు రిమాండ్ విధించడం తో,



విశాఖపట్నం సెంట్రల్ జైలు కు తరలించ మన్నారు. మండల ప్రజలకు పోలీసు శాఖ తరపున ప్రత్యేక విజ్ఞప్తి పాఠశాలలకు చదువుతున్న విద్యార్థులకు వారి వారి తల్లిదండ్రులు విద్యార్థుల ప్రవర్తన నియమావళిని గమనిస్తూ ఉండాలని కోరారు ఈ మధ్యకాలంలో కొంతమంది ఆకతాయిలు గంజాయి అక్రమ రవాణాకు విద్యార్థులనే టార్గెట్ చేస్తూ ఆకతాయిలు గంజాయి అక్రమ కు వాడుకుంటున్నారని విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనం చేస్తున్నారని ఎస్ఐ ఆవేదన వ్యక్తం చేశారు పోలీస్ శాఖ తరుపున గంజాయి నిర్మూలన లో అందరు సహకారం అందించాలనీ ప్రజలు కు కోరుతున్నాము.

## మాడగడ పి హెచ్ సి ఆకస్మిక తనిఖీ

అరకులోయ, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్: మండలంలోని మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పి హెచ్ సి)ను 104 ఆరోగ్య సేవల వాహనాల అల్లూరి సీతారామరాజు జిల్లా మేనేజర్ నరేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈప్రాథమిక



ఆరోగ్య కేంద్రం పరిధిలో 104 వాహనాలు రోగులకు అందిస్తున్న ఆరోగ్య సేవలపై ఆయన ఆరా తీశారు.ఈ సందర్భంగా 104 వాహనాలను పరిశీలించి ఇబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అరకు డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సమర్థి. రవికుమార్,104 అండ్ మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్స్ పై అవగాహన

మునగపాక, అక్టోబర్ 10, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వైద్యాధికారి డా. ఎన్ విమలగిరి,ఎం. నాగలక్ష్మి ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం గురువారం



నిర్వహించారుఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విమలగిరి, ఎం నాగలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య రంగానికి సంబంధించి మందులు, సర్జికల్ ఎక్విప్మెంట్ , ఆరోగ్య భీమా GST సవరణల వలన చాలా డబ్బు పొదుపు అవుతుందని, ప్రజలందరూ గమనించి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ ఆర్.దేవకాంత, సూపర్వైజర్లు ఎం నాగేశ్వరరావు,MLHP, ANMs, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# నేషనల్ యూత్ వాలంటీర్లుగా

## పనిచేయడానికి సువర్ణావకాశం

**– నెలకు 5000 స్టైఫండ్‌తో సేవా కార్యక్రమాలు**

**శ్రీకాకుళం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** సమాజ సేవ చేయాలనే ఆసక్తి గల శ్రీకాకుళం జిల్లా యువతకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. 2025-26 సంవత్సరానికిగాను నేషనల్ యూత్ వాలంటీర్లు ఎంపిక కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మై భారత్ (మై భారత్) డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట్ ఉజ్వల్ తెలిపారు.



ఒక సంవత్సరం పాటు స్వచ్ఛంద సేవ చేయడానికి ఆసక్తి గల, 01 అక్టోబర్, 2025 నాటికి 18 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10వ తరగతి విద్యార్హత ఉండాలి. ఇది కేవలం స్వచ్ఛంద సేవ మాత్రమే, ఉద్యోగం కాదని గమనించాలి. ప్రస్తుతం చదువుతూ ఉన్నవారు లేదా ఉద్యోగం చేస్తున్నవారు దరఖాస్తు చేయడానికి అనర్హులు. ఎంపికైన వాలంటీర్లకు నెలకు 5,000/- చొప్పున స్టైఫండ్ చెల్లించబడుతుంది. ఎంపికైన వాలంటీర్లు ఒక సంవత్సరం పాటు వివిధ సామాజికాంశాలపై ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టవలసి ఉంటుంది. ముఖ్యంగా యువజన సంఘాల స్థాపన, క్రీడలు, ఆరోగ్యం, అక్షరాస్యత, పారిశుద్ధ్యం, లింగ వివక్ష, డిజిటల్ అక్షరాస్యత వంటి అంశాలపై వీరు పనిచేయాలి. ఉన్నత విద్యార్హత, కంప్యూటర్ అప్లికేషన్స్, ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ కలిగి ఉండి ఈ-బ్యాంకింగ్, డిజిటల్ వంటి వివిధ మొబైల్ అప్లికేషన్స్‌లో పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అలాగే మై భారత్ అనుబంధ యువజన సంఘాల సభ్యులకు, మెంటార్ యూత్ క్లబ్ సభ్యులకు మరియు మహిళా అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్ పద్ధతిలో https://nyks.nic.in/NationalCorps/nyc.html లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ దరఖాస్తులను పంపడానికి చివరి తేదీ 15 అక్టోబర్, 2025. అభ్యర్థులు తప్పనిసరిగా శ్రీకాకుళం జిల్లా వాసులై ఉండాలనే నిబంధన ఉంది. దరఖాస్తుల స్వీకరణ మరియు అభ్యర్థుల ఎంపిక మై భారత్ ముఖ్య కార్యాలయం నియమ నిబంధనలకు లోబడి జరుగుతుంది. పూర్తి వివరాల కోసం జిల్లా మై భారత్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు లేదా డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట్ ఉజ్వల్ (ఫోన్ నెంబర్లు: 08942-222028, 8142172119)ను సంప్రదించాలని ఆయన కోరారు.

# అన్ని వర్గాల అభివృద్ధికి కూటమి కృషి




**శ్రీకాకుళం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి, కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరం గొంటి వీధిలో గల చర్చిలో శ్రీకాకుళం పట్టణ క్రైస్తవ సంఘముల పాస్టరు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరానికి చెందిన 70 మంది పాస్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పాస్టర్స్ సంఘ నాయకులు ఎమ్మెల్యే శంకర్ను దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ మీ అందరిని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందనీ మీ అందరితో కలిసి పని చేస్తాననీ ఆయన అన్నారు. క్రైస్తవులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం క్రిస్టియన కార్పొరేషన ద్వారా కూటమి ప్రభుత్వం కోట్లు రూపాయలు వేచించి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి తాను వ్యక్తిగతంగా కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం పట్టణ క్రైస్తవ సంఘాల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలి

**– ఫిర్యాదుదారులు సంతృప్తి చెందాలి**

**– జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, అక్టోబరు 9, మేజర్‌న్యూస్:** అర్జీల పై ఫిర్యాదు దారులు సంతృప్తి చెందాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పౌర సరఫరాలు, పిజిఆర్ఎస్, రెవెన్యూ సమస్యలు, మ్యుటేషన్లు, తదితర వాటిపై ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే పని ప్రజలకు సంతృప్తికరంగా ఉండాలన్నారు. మండలాల వారీగా మ్యుటేషన్లు గూర్చి ఆయన అడిగి తెలుసుకున్నారు. మ్యుటేషన్లుకు సంబంధించి నోటీసులు ఏ విధంగా జారీ చేస్తోరో వివరించారు. రెవెన్యూ సిబ్బంది పై పని వత్తిడి ఉన్నప్పటికీ అత్యవసరమైన పనులకు తప్పని పరిస్థితుల్లో హాజరు కావాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం, మరమ్మతులు చేయాల్సిన కార్యాలయాలు ఉంటే తక్షణమే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. రెవెన్యూ క్రీడలు జిల్లా స్థాయిలో జిల్లాలో నిర్వహించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో సిఎస్ డిటిలు కీలకంగా వ్యవహరించాలన్నారు. మండల సర్వేయర్లు మ్యుటేషన్లు, ఆర్ఓఆర్ లను ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. రెవెన్యూ సమస్యలపై మాట్లాడారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వి రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్లు జి. జయదేవి, పద్మావతి, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, కలెక్టరేట్ పరిపాలనాధికారి జి.ఎ.సూర్యనారాయణ, కలెక్టరేట్ ఆయా విభాగాల పర్యవేక్షులు, శ్రీకాకుళం డివిజన్ కు సంబంధించి మండల తహసీల్దార్లు, ఆర్ ఎస్ డిటిలు, సిఎస్ డిటీలు, మండల సర్వేయర్లు, హెచ్. డిటిలు, ఆర్ఐ, విఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

# బోధనేతర పనులు, విద్యా శక్తి కార్యక్రమాలు బహిష్కరణ

**: ఫ్యాప్టో శ్రీకాకుళం జిల్లా శాఖ.**





**శ్రీకాకుళం, అక్టోబర్ 9 , మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఫ్యాప్టో శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయుల,విద్యార్థుల, మధ్యాహ్న భోజన పథక నిర్వహణ తప్ప మరే బోధనేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులు చేయబోరని ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్ బమ్మిడి శ్రీ రామమూర్తి, పడాల ప్రతాప్ కుమార్ లు తెలిపారు. ఇప్పటికే అనేక బోధనేతర కార్యక్రమాలు వలన విద్యార్థులకు నాణ్యమైన బోధన అందక,సమయం చాలక విద్యార్థుల అభ్యసన కుంటు పడుతున్నదని. ఉపాధ్యాయులకు కూడా బోధనేతర కార్యక్రమాల వలన బోధనపై ఆసక్తి తగ్గిపోతున్నదని, ప్రభుత్వానికి అనేకమార్లు తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడం వలన రేపటి నుంచి బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్టు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ద్వారా, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు కు శ్రీకాకుళం జిల్లా ఫ్యాప్టో శాఖ పక్షాన మెమోరాండం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు ఏపీటీఎఫ్ 1938 బి.రవి కుమార్, బి.వెంకటేశ్వర్లు, హెచ్ఎం అసోసియేషన్ వాల్తేటి సత్యనారాయణ, ఎస్ టి యు జి రమణ, బి టి ఏ సీర రమేష్ బాబు, యుటిఎఫ్ బి రవి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువ గెడ్డ, తంపరబట్టి పరిశీలించిన కలమట





**కొత్తూరు, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** వంశధార వరదలకు గండ్లు పడిన కాలువ గెడ్డ, తంపర బట్టి లను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ, గురువారం పరిశీలించారు. ఆయన పర్యటన లో పాతపట్నం ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. వీటికి పడిన గండ్లు వలన పంటలు పూర్తిగా పాడై పోయాయని అన్నారు. కాలువ గెడ్డ కు పలు చోట్ల పడిన గండ్లు పూడ్చుడానికి చర్యలు తీసుకోవాలని కలమట ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. వరదలు వలన నష్టపోయిన ప్రతీ రైతుకు పరిహారం అందేలా, నష్ట శాతాన్ని నమోదు చేసి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అంద జేసేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, రెవిన్యూ శాఖ అధికారులను కోరారు.కలమట వెంట ఇరిగేషన్ ఎ ఇ ప్రసాద్, తేజేశ్వరరావు ,నీటి సంఘం అధ్యక్షులు చంద్రరావు,పొలారావు, రైతులు పాల్గొన్నారు.

# బోధ నేతర యాప్ ల గోల మాకొద్దు..



**నరసన్నపేట, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** బోధన సమయాన్ని హరించే అనవసరపు యాప్ లను 10వ తేదీ నుండి ఉపాధ్యాయులు ఉపయోగించబోమని విజ్ఞప్తి చేస్తూ మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావుకు నరసన్నపేట మండలం ఫ్యాప్టో సంఘ నాయకులు గురువారం వినతి పత్రం అందించారు. ఈనెల 7వ తేదీన విజయవాడలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో యాప్ల భారాన్ని తగ్గించేందుకు నిర్ణయించిన మేరకు 10వ తేదీ నుండి అన్ని బోధ నేతర యాప్ లను నిలిపి వేస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల అన్ని ఉపాధ్యాయ సంఘం నేతలు పాల్గొన్నారు.

# నిధులు దుర్వినియోగం డి యల్ పి ఓ దర్యాప్తు

**– మండలంలోని నివగాం,**

**మెట్టూరు బిట్ వన్ పంచాయితీ రికార్డులు పరిశీలన**



**కొత్తూరు, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** మండలం లోని నివగాం, మెట్టూరు బిట్ వన్ పంచాయితీ ల్లో నిధులు దుర్వినియోగం పై వచ్చిన పిర్యాదుల పైటెక్కలి డివిజనల్ పంచాయితీ అధికారి ఐ వి రమణ విచారణ జరిపారు. పంచాయతీ రికార్డులు పరిశీలన కోసం డి యల్ పి ఓ తీసుకొని వెళ్లిపోయారు. విచారణ పూర్తిగా జరుపకుండా వెళ్లిపోయారని పిర్యాదు దారుడు ఆరోపించారు. కలెక్టర్ పిర్యాదుల విభాగం లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మెట్టూరు బిట్ వన్ పంచాయితీ లో అవకతవకలు జరిగాయని సవాలాపురపు బాలరాజు, బూర్లె శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కు చేసిన పిర్యాదు పై డియల్ పి ఓ దర్యాప్తు నిర్వహించారు. పిర్యాదు దారులు డియల్ పీఓ సమక్షంలో సర్పంచ్ పై పంచాయతీ లో జరిగిన అక్రమాలు పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు డివిజినల్ పంచాయితీ కి సమర్పించినట్లు తెలిపారు.

# న్యాయం కోర్టులు, పౌరులు ప్రజాస్వామ్యంపై మీడియా విచారణల ప్రభావంపై సదస్సు



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ విద్యార్థులు దృష్టికోన్ పేరుతో సంచలనాత్మక యుగంలో న్యాయం కోర్టులు, పౌరులు ప్రజాస్వామ్యంపై మీడియా విచారణల ప్రభావం అనే అంశంపై ఆలోచింపజేసే ప్యానెల్ చర్చను నిర్వహించారు. ఈ సెషన్ న్యాయ ప్రక్రియలపై మీడియా కథనాల పెరుగుతున్న ప్రభావాన్ని మరియు అవి ప్రజాస్వామ్యం నైతిక జర్నలిజానికి ఎదురయ్యే సవాళ్లను చర్చించింది. ముఖ్య అతిథిగా డి ఎస్ ఎన్ ఎల్ యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. సూర్య ప్రకాశరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయం యొక్క నినాదం యతో ధర్మస్ తతో జయ హా ధర్మం ఎక్కడ ఉంటే అక్కడ విజయం ఉంటుంది అనే దానిని విశ్లేషించింది. డాక్టర్ రావు తన ప్రసంగంలో సంచలనాత్మక ఒత్తిళ్ల మధ్య న్యాయ అధికారులు, మీడియా నిపుణులు పౌరులు సమగ్రతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని చెప్పారు. తక్షణ సమాచారం మీడియా ద్వారా బహిరంగ విచారణల డిజిటల్ యుగానికి అనుగుణంగా న్యాయం యొక్క పవిత్రతను కాపాడుకోవాలని ఆయన భవిష్యత్ న్యాయవాదులను కోరారు. డీన్ వాన్ ల్యూవెన్ పీస్ స్టడీస్ అండ్ యాక్షన్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, సంచలనాత్మక యుగంలో మీడియా నిర్దోషిత్వాన్ని ఊహించడంపై ఎంతవరకు సమంజసమో స్వీయ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. సాక్ష్యాల కంటే భావోద్వేగంతో కూడిన ముఖ్యాంశాల ద్వారా ప్రజాభిప్రాయం రూపొందించబడినప్పుడు, న్యాయం కూడా విచారణలో ఉంచబడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పత్రికా స్వేచ్ఛ న్యాయ సమగ్రత మధ్య సమతుల్యతను పునరుద్ధరించడానికి కీలకమైన సాధనాలుగా కఠినమైన నైతిక ప్రమాణాలు, స్వీయ నియంత్రణ మరియు మీడియా అక్షరాస్యత కోసం డాక్టర్ అభిషేక్ పిలుపునిచ్చారు. ది హిందూ డిప్యూటీ ఎడిటర్ శ్రీ రాము మర్రి, అనుభవజ్ఞుడైన జర్నలిస్ట్ దృక్పథాన్ని తీసుకువచ్చారు, మీడియా యొక్క ద్వంద్వ బాధ్యత సమాచారం ఇవ్వడం రక్షించడం గురించి సూక్ష్మ అవగాహనను అందించారు. పారదర్శకత మరియు చొరబాటు మధ్య నైతిక సందిగ్ధతను ఆయన చెప్పారు, ఊహాజనిత రిపోర్టింగ్ వాస్తవాలను వక్రీకరిస్తుందని కోర్టులు న్యాయం అందించే ముందు ప్రతిష్టను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. క్రిమినల్ లా ఫ్యాకల్టీ డాక్టర్ సోమ భట్టాచార్య, సంచలనాత్మకత ప్రజాస్వామ్య సంస్థలపై పౌరుల విశ్వాసాన్ని ఎలా బలహీనపరుస్తుందో వెలుగులోకి తెచ్చింది. మీడియా ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తున్నప్పటికీ, రేటింగ్‌ల కోసం న్యాయాన్ని నాటకీయంగా చూపించే ప్రలోభాలను అది నిరోధించాలని ఆమె ఎత్తి చూపారు. సంచలనాత్మకత నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి బాధ్యతాయుతమైన రిపోర్టింగ్, న్యాయపరమైన నియంత్రణ మరియు ప్రజా అవగాహన చాలా అవసరం అని ప్యానెలిస్టులు పాల్గొనేవారి మధ్య ఏకాభిప్రాయంతో చర్చ ముగిసింది. విమర్శనాత్మకంగా ఆలోచించే, నైతికంగా మాట్లాడే మనస్సాక్షితో వ్యవహరించే ఒక తరం న్యాయ విద్యార్థులను పెంపొందించడం సామాజిక చట్టపరమైన అంశాలపై సమతుల్య, గౌరవప్రదమైన మేధోపరంగా ఉత్తేజపరిచే చర్చలను ప్రోత్సహించడం దృష్టికాన్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవములు



**కూర్మన్నపాలెం, గాజువాక, అక్టోబరు 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వాడ పరిధి గల గాంధీ బొమ్మ కాళింగవీధి కణితి కోలని శ్రీశ్రీశ్రీ కోదండరామాలయ ప్రాంగణములో నూతనంగా నిర్మితమైన శివాలయ ప్రతిష్ఠా కార్యక్రమములు గురువారం నుండి శుక్రవారం వరకు వైభవంగా నిర్వహించనున్నారు. కాలింగ ఆలయ అభివృద్ధి కమిటి ఆధ్వర్యములో ప్రతిష్ట మహోత్సవాలు ఉదయం 9గం నుండి శ్రీ గణపతి పూజ శుద్ధి పుణ్యాహవాచనము. పరిషత్ ప్రాయశ్చిత్తం కంకణాధారణ దీక్షాధారణం ప్రతిష్టాసంకల్పం అండగా దీపారాధన యాగశాల విహారణ ప్రవేశం అంకురార్పణ అగ్ని మథనం అగ్ని ప్రతిష్ఠా మధ్యాహ్నం 1గం వరకు జరిగాయి. సాయంత్రం 4గం నుండి దేవతా విగ్రహములు గ్రామసంచారణం తిరువీధి ...జలాధివాసం వాస్తు యోగిని క్షేత్ర పాలకులు నవగ్రహా సహిత రుద్ర సర్వతో భద్రమండల మండపాఆరాధనలు దేవతా జపములు లేదు స్వస్తి నిరాజన మంత్రపుష్పములు తీర్థ ప్రసాదములు వితరణములు జరిగాయి. ఈ కార్యక్రమములన్ని ఆలయ అభివృద్ధి ఆధ్వర్యములో నిర్వహిస్తున్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా ఉంటాం

**– ప్లాంట్‌ను కాపాడుకోవడమే వైయస్సార్‌సీపీ లక్ష్యం**

**: వైయస్ జగన్ స్పష్టీకరణ**

**గాజువాక, అక్టోబరు 9, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పర్యటనలో భాగంగా విశాఖపట్నంలో రోడ్డు మార్గంలో వెళ్తుండగా, మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు. సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఆ తర్వాత తమను మోసం చేస్తోందని వారు తెలిపారు. ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల విజ్ఞప్తిపై వైయస్ జగన్ సానుకూలంగా స్పందించారు. తాము అధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఎప్పుడూ తమ వైఖరి ఒక్కటేనని, అది విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడమే అని ఆయన స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ స్టీల్ ప్లాంట్ కార్మికులకు తోడుగా ఉంటుందని, ప్లాంట్ ప్రైవేటీకరణ కాకూడదన్నదే తమ లక్ష్యమని తేల్చి చెప్పారు. ఆ దిశలో కృషి చేస్తామని స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైయస్ జగన్ హామీ ఇచ్చారు.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో జి ఎస్ టీ 2.0 సంస్కరణలు అవగాహన

**- పాల్గొన్న జోన్ 2 కమీషనర్ కే కనకమహాలక్ష్మి**

**మధురవాడ, అక్టోబర్ 09, మేజర్‌న్యూస్:** వాంబే కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో జి ఎస్ టీ 2.0 సంస్కరణలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ 2 కమీషనర్ కే కనకమహాలక్ష్మి పాల్గొన్నారు. గురువారం ఈ కార్యక్రమంలో భాగముగా కనకమహాలక్ష్మి పేదలకు మరింత అందుబాటులో వైద్య సేవలు, వైద్య సేవలపై జీఎస్టీ తగ్గింపు, సూపర్ జి ఎస్ టీ సూపర్ సేవింగ్స్, పేదలకు ప్రజా ఆరోగ్యం విషయంలో సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం విషయంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయం వివరాలను ప్రజలకు వివరించారు. జీవిత/ఆరోగ్య బీమా సేవలు గతంలో 18%, ఇప్పుడు 0%, 18% వరకు పొదుపు, వివిధ రకాల మందులపై గతంలో 12%, ఇప్పుడు 5%, 07% వరకు పొదుపు. వ్యాధి నిర్ధారణ కిట్లు సంబంధిత పరికరాలు గతంలో 12%, ఇప్పుడు 5%, 07% వరకు పొదుపు, మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్ గతంలో 12%, ఇప్పుడు 5%, 07% వరకు పొదుపు, దృష్టి సరిచేసే కళ్ళ అద్దాలు గతంలో 12%, ఇప్పుడు 5%, 07% వరకు పొదుపు, మెడికల్



థర్మోమీటర్లు/మెడికల్ అనాలిసిస్ పరికరాలు గతంలో 18%, ఇప్పుడు 5%, 13% వరకు పొదుపు. 36 రకాల ప్రాణ రక్షక, క్యాన్సర్, అరుదైన వ్యాధుల మందులపై పన్నులు గతంలో 12/5%, ఇప్పుడు 0%, 12% వరకు పొదుపు. పైన సూచించిన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సి, వాంబే కాలనీ -01 మెడికల్ అధికారి డా,, ఎం. మోహన్ కృష్ణ, మరియు బీజేపీ మండల అధ్యక్షులు ఎండ. అప్పారావు, ఎం. రాధ ఎంపీ హెచ్ ఎస్ (ఎఫ్), యూపీహెచ్ సి సిబ్బంది, ఏ ఎన్ ఎం లు మరియు ఆశా వర్కర్లు కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిబిడ్డ ఆరోగ్యానికి పోషకాహారం అవసరం

**:ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



**ఆనందపురం, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన 8 వ రాష్ట్రీయ పోషక మాసం కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డకు కావాల్సిన పోషకాలను ప్రభుత్వం ద్వారా శాస్త్రీయంగా ఎంపిక చేసి ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరిగే కార్యక్రమాన్ని గర్భిణీలు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై సిబ్బంది ఇచ్చే సలహాలు.. సూచనలు పాటించాలన్నారు. కోట్లాది రూపాయల సంక్షేమ, అభివృద్ధి పనులకంటే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎక్కువ ఆనందం ఇస్తుందని చెప్పారు. ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టాలని ఆశీర్వదిస్తూ ప్రభుత్వం తరపున సీమంతం నిర్వహించారు. ప్రభుత్వపరంగా అందిస్తున్న చిరుధాన్యాల హల్వా.. చిక్కి తదితరాల నాణ్యతను పరిశీలించి రుచి చూశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీఓ శ్రీదేవి, ఎమ్మార్వో శ్రీనుబాబు, ఏఎంసీ చైర్మన్ రామస్వామి నాయుడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, బి.ఆర్.బి.నాయుడు, తమ్మిన అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, రెడ్డి బాబు, కర్రి శ్రీనివాసరావు, కె. శ్రీకాంత్ రాజు, పిఏసిఎస్ చైర్మన్‌లు రౌతు. నాగరాజు, గండ్రెడ్డి సోంబాబు, పాండ్రంకి అప్పలరాజు బమ్మిడి ఉమ, మహంతి శివాజీ, అప్పలరాము, , బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ హబ్ గా 87వ వార్డ్ ని తీర్చి దిద్దుతా...

**- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**

**- స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన**

**- నిధులు మంజూరు చేయించి వార్డ్ అభివృద్ధి చేస్తా రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం**

**గాజువాక, అక్టోబర్ 9, మేజర్‌న్యూస్:** స్పోర్ట్ హబ్ గా 87 వార్డ్ ని తీర్చిదిద్దుతానని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు . గాజువాక నియోజకవర్గం 87వ వార్డు లో సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న సుమారు 4 ఎకరాల 50 సెంట్లు స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు 155,60,000 రూపాయలు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు గురువారం ఎమ్మెల్యే పల్లా శంకుస్థాపన చేశారు. చుట్టూ ప్రహరీ, వాకింగ్ ట్రాక్, ఓపెన్ పిల్లల ఆట పరికరాలు నిర్మాణం జరుగుతుందని వార్డు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేస్తున్న వార్డు కుటుంబ సభ్యులకు నా ధన్యవాదములు అన్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 14 నెలలోనే 25 కోట్ల రూపాయలతో వార్డు అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధిలో 87 వ వార్డుని జిల్లాలో నెంబర్ వన్ స్థానంలో తీర్చిదిద్దుతామని అన్నారు.

